జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | గురువారం 5 మార్చి 2026 | సంపుటి : 1 | సంచిక : 62 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ఇరాన్ యుద్ధనౌకపై దాడి

- హిందూ మహా సముద్రంలో ముంచేసిన అమెరికా
- నౌకలో 180 మంది సిబ్బంది.. 32 మందిని రక్షించిన శ్రీలంక
- 87 మృతదేహాల వెలికితీత.. మిగిలిన వారి గల్లంతు
- విశాఖ నుంచే వెళ్తున్న ఐరిస్ దేనా నౌక

5



## రాజ్యసభ బాటలో నితీశ్?



- నబీన్‌తో పాటుగా నేడు నామినేషన్!
- సీఎం పదవికి రాజీనామా యోచన
- కుమారుని కోసం బీజేపీతో ఒప్పందం
- సీఎం పీఠం బీజేపీకి, డిప్యూటీగా నిశాంత్
- మలుపు తిరగనున్న బిహార్



## పెద్దలు ‘వేం’ చేశారు

- రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్‌రెడ్డిని ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం
- ఇప్పటికే ఖరారైన అభిషేక్ సింఘ్వీ అభ్యర్థిత్వం..
- సీఎం పట్టుదలతో సన్నిహితుడికి దక్కిన అవకాశం
- ఎట్టకేలకు ఉత్కంఠకు తెర... అంతకుముందు జూమ్‌లో మంతనాలు

# గణపతి లొంగుబాటు?

5

- అమిత్ షా సమక్షంలో లొంగిపోయేందుకు రంగం సిద్ధం
- ఇప్పటికే రాష్ట్ర పోలీసులతో టచ్‌లోకి వచ్చినట్టుగా సమాచారం
- సేఫ్ ప్యాసేజ్ కల్పించడంతో నేపాల్ నుంచి ఢిల్లీకి..!
- హైదరాబాద్‌లో దేవ్‌జీ లొంగిపోయినప్పుడే గణపతి ప్రస్తావన..
- తాజాగా ఢిల్లీలో కేంద్ర హోంమంత్రితో సీఎం రేవంత్, డీజీపీ, ఎస్ఐబీ చీఫ్ భేటీ
- మావోయిస్టు అగ్రనేత లొంగుబాటుపైనా చర్చ!





## ఈ ఎన్నికల్లో విజిల్ మారుమోగుతుంది

- ఐపీఎల్‌లో సీఎస్‌కేకు విజిల్ వేస్తే ఎన్నికల్లో టీవీకే విజిల్‌కు ఓటేస్తారు
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తనకు భావోద్వేగమన్న నటుడు విజయ్
- మిగతా పార్టీలకు సాధారణ ఎన్నిక



# యుద్ధ విధ్వంసం

- ఇరాన్ నాయకత్వం, భద్రతా బలగాలే లక్ష్యంగా అమెరికా-ఇజ్రాయెల్ దాడులు
- ఆ దేశ సైనిక ప్రధాన కేంద్రంపై 250 బాంబులు
- ఇజ్రాయెల్, అమెరికా స్థావరాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు
- చమురు శుద్ధి కేంద్రంపై మళ్లీ దాడి
- ఇరాన్ సుప్రీం నేతగా మొజ్తాబా?
- ఆయననూ చంపేస్తామన్న ఇజ్రాయెల్
- ఇరాన్‌లో 1,045కు చేరిన మృతులు

దుబాయ్

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్‌ల యుద్ధం విధ్వంసం సృష్టిస్తోంది. ఇరాన్‌లోని నాయకత్వం, సైనిక బలగాలే లక్ష్యంగా సంయుక్త దళాలు దాడులు చేస్తున్నాయి. ఐదో రోజైన బుధవారం రాజధాని టెహ్రాన్‌తోపాటు పలు నగరాలపై బాంబుల వర్షం కురిసింది. సైనిక ప్రధాన కేంద్రంపై 100 ఫైటర్ జెట్లతో 250 బాంబులను ఇజ్రాయెల్ వేసింది. ప్రతిగా క్షిపణులు, డ్రోన్లతో ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇప్పటిదాకా 1,045 మంది మరణించినట్లు ఇరాన్ మృత వీరులు, వెటరన్స్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇరాన్ తదుపరి సుప్రీం నేతగా ఖమేనీ - మిగతా2లో



## నేడు ప్రధానితో ఫిన్లాండ్ అధ్యక్షుడి భేటీ

నాలుగు రోజుల పర్యటనకు వచ్చిన అలెగ్జాండర్ స్టబ్

5

# మరింత మంది ఐపీఎస్‌లు కావాలి

- ప్రస్తుతం 83 మందే ఉన్నారు.. 105 మందికి పెంచండి
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సహకరించండి
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరానికి అదనంగా ఐపీఎస్ అధికారుల అవసరం ఉంది
- ఈ ఏడాది మరోమారు క్యాడర్



హైదరాబాద్

పెరుగుతున్న అవసరాల దృష్ట్యా రాష్ట్రానికి మరింత మంది ఐపీఎస్ అధికారులను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరారు. ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరానికి అదనంగా ఐపీఎస్ అధికారుల అవసరం ఉందన్నారు. పోలీసు అధికారులతో కలిసి ముఖ్యమంత్రి బుధవారం ఢిల్లీలో అమిత్‌షాతో సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించారు. ‘రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016లో మొదటిసారి క్యాడర్ రివ్యూ జరిగింది. 2021లో జరగాల్సిన రివ్యూ ఇంకా ఆలస్యంగా 2025లో జరిగింది. ఆ సమయంలోనూ ఏడుగురు ఐపీఎస్‌లను మాత్రమే తెలంగాణకు కేటాయించారు. ఈ ఏడాది మరోమారు క్యాడర్ రివ్యూ నిర్వహించాలి. ప్రస్తుతం తెలంగాణలో 83 మంది ఐపీఎస్ అధికారులు మాత్రమే ఉన్నారు. ఈ సంఖ్యను 105కు పెంచండి’ అని రేవంత్‌రెడ్డి కోరారు. గతంలో రాజధాని పరిధిలో ఉన్న మూడు కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించడంతో పాటు కొత్తగా ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ - మిగతా2లో

# పెద్దలు 'వేం' చేశారు

న్యూఢిల్లీ

కాంగ్రెస్ పార్టీలో రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై గత కొద్దిరోజులుగా నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఎన్నో మల్లగుల్లాలు, సుదీర్ఘ చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ నుంచి బరిలో నిలిచే ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది అభిక్ మను సింఘ్వీతోపాటు, రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత వేం నరేందర్‌రెడ్డికి అవకాశం ఇచ్చింది. అభ్యర్థుల ఎంపిక వ్యవహారం కొలిక్కిరాగానే, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు స్వయంగా వేం నరేందర్‌రెడ్డికి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలియజేయడంతోపాటు అభినందనలు తెలిపారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఖరారైన అభ్యర్థులు గురువారం తమ నామినేషన్లను దాఖలు చేస్తారు.

**ఆ మూడు పేర్ల చుట్టే తిరిగిన చర్చ**

అభ్యర్థుల ఖరారుకు ముందు ఢిల్లీ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అభ్యర్థి ఎంపికకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి చేరుకున్నా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితర కీలక నేతలు అందుబాటులో లేరు. దీంతో సీఎం వారితో జూమ్ యాప్ ద్వారా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ వర్చువల్ మీటింగ్‌లో ప్రధానంగా మూడు పేర్ల చుట్టే సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. వేం నరేందర్‌రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, వినయ్‌కుమార్ పేర్లను అధిష్టానం తీవ్రంగా పరిశీలించింది.

**నెగ్గిన రేవంత్ పట్టు !**

ఈ జూమ్ మీటింగ్‌లో అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి మధ్య చర్చ జరిగింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. వినయ్‌కుమార్‌కు అవకాశం ఇస్తే బాగుంటుందనే వైఖరితో ఆయన వైపు మొగ్గు చూపినట్టు తెలిసింది. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం తనకు అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్‌రెడ్డికి ఈసారి ఎలాగైనా అవకాశం ఇవ్వాల్సిందేనని గట్టిగా పట్టుబట్టారు. రాష్ట్ర రాజకీయ సమీకరణాలు, పార్టీలో ఆయన సీనియారిటీని ఈ సందర్భంగా సీఎం వివరించినట్టు సమాచారం. సుదీర్ఘ చర్చల అనంతరం సీఎం పట్టుదలకే అధిష్టానం గౌరవం ఇచ్చింది. వేం నరేందర్‌రెడ్డి వైపే మొగ్గుచూపి, జాతీయ కోటాలో అభిషేక్ మను సింఘ్వీతో కలిపి ఆయన పేరును ఖరారు చేసింది.

అభ్యర్థుల బయోడేటా:

వేం నరేందర్‌రెడ్డి
జననం: 1960
తల్లిదండ్రులు: వేం వెంకటమ్మ-- చెన్న కృష్ణారెడ్డి
విద్యార్హతలు: బీఏ
కుటుంబ నేపథ్యం: భార్య విజయలక్ష్మి, ఇద్దరు కుమారులు (కృష్ణ భార్గవ్, కృష్ణ కీర్తన్)
రాజకీయ ప్రస్థానం: ఉమ్మడి ఏపీలో 2004 నుంచి 2009 వరకు మహబూబాబాద్ ఎమ్మెల్యేగా సేవలందించారు. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉంటూ, పార్టీలో ట్రబుల్ షూటర్‌గా, ముఖ్యమంత్రికి అత్యంత ఆప్తుడిగా గుర్తింపు పొందారు.

అభిషేక్ మను సింఘ్వీ
జననం: 24 ఫిబ్రవరి 1959
స్వస్థలం: జోధ్‌పూర్ (రాజస్తాన్)
తల్లిదండ్రులు: లక్ష్మీమాల్ సింఘ్వీ, కమల్ సింఘ్వీ
కుటుంబ నేపథ్యం: ఇద్దరు పిల్లలు
విద్యార్హతలు: ఢిల్లీలోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో బీఏ, కేంబ్రిడ్జిలోని ట్రినిటీ కాలేజీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. దేశంలోనే అత్యుత్తమ న్యాయవాదుల్లో ఒకరిగా గుర్తింపు.
రాజకీయ ప్రస్థానం: గతంలో పశ్చిమ బెంగాల్, రాజస్తాన్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన అపార అనుభవం ఉంది. కె.కేశవరావు రాజీనామాతో తెలంగాణలో ఖాళీ అయిన స్థానం నుంచి 2024 ఆగస్టు 28న రాజ్యసభకు వెళ్లారు.

## మరింత మంది ఐపీఎస్‌లు కావాలి

-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేసిన విషయాన్ని కూడా అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు. వీటన్నింటి దృష్ట్యా తెలంగాణకు మరింత మంది ఐపీఎస్‌లు కావాలని, దీనిపై కేంద్రం సత్వరమే నిర్ణయం తీసుకోవాలని విన్నవించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ కార్యకలాపాలు, సైబర్‌నేరాల నియంత్రణలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషిస్తున్న పాత్ర గురించి వివరించారు. జనజీవన స్రవంతిలో కలుస్తున్న మావోయిస్టు నాయకులు, ఇంకా అజ్ఞాతంలో ఉన్న వారి గురించి సమావేశంలో చర్చకొచ్చింది. లొంగుబాట్లు, పునరావాసం తదితర అంశాల గురించి ఇరువురూ కూలంకషంగా చర్చించారు. 'ఈ రెండేళ్లలో రాష్ట్రంలో మొత్తం 591 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ మధ్యకాలంలో అనేక మంది మావోయిస్టు నాయకులు సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావడం శుభ పరిణామం. వారందరికీ మా ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ శివధర్‌రెడ్డి, నిఘా విభాగాధిపతి విజయ్‌కుమార్, ఎస్బీబీ ఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి లొంగుబాటు?

హైదరాబాద్



మావోయిస్టు పార్టీలో అత్యంత సీనియర్ నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో లొంగిపోవడానికి రంగం సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణ డీజీపీ ముందు లొంగిపోయిన తిప్పిరి తిరుపతి, రాజిరెడ్డి, పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న తదితరులు, ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమైన సందర్భంలోనే.. గణపతి గురించిన ప్రస్తావన వచ్చినట్లు సమాచారం. కాగా త్వరలో జరగబోయే మావోయిస్టు రహిత భారత్ సదస్సుతో పాటు మావోయిస్టు నేతల లొంగుబాట్లపై చర్చించడానికి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఎస్ఐబీ చీఫ్, ఐజీ సుమతి బుధవారం ఢిల్లీలో అమిత్‌షాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గణపతి లొంగుబాటు అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు బుధవారం సాయంత్రం నుంచే దేశ రాజధానిలో గణపతి లొంగుబాటు అంశంపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అత్యంత విశ్వసనీయంగా అందిన సమాచారాన్ని బట్టి.. వృద్ధాప్యం, అనారోగ్య కారణాల నేపథ్యంలో గణపతి తెలంగాణ పోలీసులతో రహస్య సంప్రదింపులు జరుపుతున్నారని, ఆయన త్వరలోనే లొంగిపోవడానికి మార్గం సుగమం అయిందని తెలుస్తోంది. వయస్సు, అనారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గణపతి సాధారణ జీవితం గడపాలని కుటుంబ సభ్యులు సైతం కోరుతున్నట్లు సమాచారం. కాగా ఆపరేషన్ కగార్ తరువాత పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్లిన గణపతి దేశం విడిచి నేపాల్ వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తాజాగా తెలంగాణ పోలీసులతో టచ్‌లోకి వచ్చారని.. ఉన్నతాధికారులు ఆయనకు సేఫ్ ప్యాసేజ్ కల్పించి నేపాల్ నుంచి ఢిల్లీకి వచ్చేలా చూశారని ఉన్నతస్థాయి వర్గాల ద్వారా తెలుస్తోంది.

**అనారోగ్యంతోనే బాధ్యతల నుంచి పక్కకు..**

మావోయిస్టు ఉద్యమంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న గణపతి అనారోగ్య కారణాల వల్ల మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పుకున్నారు. అయినా జనజీవన స్రవంతిలోకి రాకుండా ఉద్యమంలో కొనసాగారు. మూడు నాలుగు దశాబ్దాల పాటు పీపుల్స్‌వార్‌ను ఆ తర్వాత మావోయిస్టు పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సాయుధ పంథావైపు నడిపించడంలో గణపతి కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో పోలీసులకు పలుమార్లు చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నారు. ఏది ఏమైనా గణపతి లొంగిపోతే మావోయిస్టు ఉద్యమం ముగింపునకు వచ్చినట్టేనని అంటున్నారు.

**సీతారామయ్య తర్వాత ఆ స్థాయి లీడర్‌గా..**

గణపతి 1949లో జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం బీర్పూర్‌లో జని?మంచారు. ఆయన్ను ఉద్యమంలో టీచర్ అని పిలుస్తారు. 1970లో జరిగిన రైతు పోరాటాలు, జగిత్యాల జైత్రయాత్ర తర్వాత నక్సల్ ఉద్యమంలో కొండపల్లి సీతారామయ్య తర్వాత ఆ స్థాయి లీడర్‌గా గణపతికి గుర్తింపు లభించింది. మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత ఆయన పర్యవేక్షణలో దేశంలో సంచలన దాడులు జరిగాయి. మావోయిస్టు నెట్‌వర్క్ విస్తరణలో గణపతిది కీలక పాత్రగా చెబుతారు. గణపతితో పాటు ఆయన సహచరిణి సుజాత కూడా ఇప్పటివరకు అజ్ఞాతంలోనే ఉన్నారు.

# పట్టు పట్టి.. సన్నిహితుడికి 'పట్టం'

హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సన్నిహితుడైన వేం నరేందర్‌రెడ్డికి రాజ్యసభ స్థానం ఇప్పించుకోవడంలో సఫలీకృతులయ్యారు. వాస్తవానికి, ఈ దఫా రాష్ట్రం నుంచి ఇద్దరికి రాజ్యసభకు వెళ్లే అవకాశం లభించింది. ఈ రెండు స్థానాల్లో ఒకటి అధిష్టానం కోటాకు వెళు తుందని, మరొకటి తెలంగాణ నాయకత్వానికి వస్తుందనే చర్చ మొదటి నుంచి జరిగింది. అయితే తెలంగాణకు వచ్చే ఒక స్థానం విషయంలో సామాజిక వర్గాల వారీగా సమీకరణలు తెరపైకి వచ్చాయి. అధిష్టానం కోటాలో అగ్రవర్ణాలకు చెందిన సింఘ్వీ కేటాయించాల్సి ఉన్నందున మరో స్థానాన్ని బీసీ లేదా ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలన్న ప్రతిపాదన బలంగా వినిపించింది. అయితే, ఇదే సామాజిక వర్గ కోణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం ముందు పెట్టి తన మాట నెగ్గించుకోగలిగారని పార్టీ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ పార్టీ అనేక అడుగులు వేస్తోందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు ఇప్పటికే పలుసార్లు ప్రాధాన్యం ఇచ్చామని, ఈసారి తెలంగాణలో బలమైన సామాజిక వర్గానికి చెందిన రెడ్డి నేతకు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానం ముందు తన ఆలోచనను వెలిబుచ్చారని చెబుతున్నాయి.. ఈ కోణంలోనే తనకు చేదోడువాదోడుగా ఉండే అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డిని ఆయన మొదటి నుంచి చర్చల్లో ఉంచగలిగారని, ఆయనకు ఇవ్వడం వల్ల జరిగే ప్రయోజనాన్ని సీఎం అధిష్టానానికి స్పష్టంగా వివరించగలిగారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దొరకకపోవడంతో తన సన్నిహితుడైన వేం నరేందర్‌రెడ్డిని ఎలాగైనా రాజ్యసభకు పంపాలని సీఎం రేవంత్ అనుకున్నారు. అందులో భాగంగా పార్టీ అధికారంలోకి వచ్చి న తర్వాత తొలిసారి జరిగిన రాజ్యసభ ఎన్నిక సమయంలోనే వేం నరేందర్‌రెడ్డి పేరును ప్రతిపాదించారు. అయితే అగ్రవర్ణాలకు చెందిన రేణుకాచౌదరికి ఒక స్థానం ఇవ్వాల్సి రావడంతో బీసీ వర్గానికి చెందిన అనిల్‌కుమార్‌యాదవ్‌కు అవకాశం లభించింది. మధ్యలో వచ్చిన మరో స్థానాన్ని అధిష్టాన కోటాలో సుప్రీంకోర్టు న్యాయవాది సింఘ్వీకి కేటాయించారు.



**తమిళనాడు తికమక**

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి డీఎంకే కేటాయించే స్థానాలు, అక్కడ పోటీ చేసే అభ్యర్థుల విషయం తేలడంలో జాప్యం జరిగింది. పరిస్థితిని బట్టి సింఘ్వీ తమిళనాడుకు వెళ్లే అవకాశం ఉందనే చర్చ కూడా జరిగింది. దీంతో అధిష్టానం కోటాకు ఒక స్థానం వెళుతుందా లేదంటే రెండు స్థానాలు తెలంగాణ నాయకులకే వస్తాయా అనే మీమాంస మంగళవారం వరకు కొనసాగింది. ఒకవేళ తెలంగాణకు రెండు స్థానాలు కేటాయించాల్సి వస్తే ఒకటి ఓసీకి మరొకటి బీసీకి ఇస్తారనే చర్చ జరిగింది. అయితే తమిళనాడు నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీకి ఒకటే స్థానాన్ని ఇచ్చేందుకు డీఎంకే అంగీకరించడంతో సింఘ్వీ తెలంగాణకు ఖరారయ్యారు. మిగిలిన ఒక స్థానాన్ని నరేందర్‌రెడ్డికి కేటాయించారు.

**నేడు నామినేషన్లు**

రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున గురువారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలోని రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో తమ నామినేషన్లను వారు సమర్పిస్తారు. ఈ నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు హాజరుకానున్నారు. ఇతర నామినేషన్లు దాఖలు కాని పక్షంలో ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం ఈ ఇద్దరి ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటిస్తుంది.

# 'రాజ్యసభ'కు బీఆర్ఎస్ దూరం ?

హైదరాబాద్




రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రం నుంచి ఖాళీ అవుతున్న రెండు స్థానాలకు గురువారంతో నామినేషన్ల దాఖలుకు గడువు ముగుస్తుంది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికకు దూరంగా ఉండాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. మరోవైపు నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు పార్టీ అభ్యర్థిని బరిలోకి దించే అంశంలో గోప్యత పాటించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. తెలంగాణలో 120 మంది శాసనసభ్యులు ఉండగా ఇద్దరు మాత్రమే పోటీ చేస్తే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. సిట్టింగ్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీతోపాటు మరో అభ్యర్థిని అధికార కాంగ్రెస్ పార్టీ పోటీలో నిలుపుతోంది. అయితే బీఆర్ఎస్ మూడో అభ్యర్థిని బరిలోకి దించితే ఎన్నిక అనివార్యం అవుతుంది. ముగ్గురు అభ్యర్థులు పోటీ చేస్తే కనీసం 40 ఓట్లు సాధించే అభ్యర్థులు రాజ్యసభ ఎన్నికల్లో విజయం సాధిస్తారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 మంది బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేల మరణంతో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో అసెంబ్లీలో బీఆర్ఎస్ బలం 37 స్థానాలకు పడిపోయింది. మరో 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టుగా ఆరోపణలు ఎదుర్కొంటుండగా, వారిపై అనర్హత వేటు కోరుతూ బీఆర్ఎస్ స్పీకర్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అసెంబ్లీలో బీఆర్ఎస్ బలం 27 మందికే పరిమితమైంది. అయితే రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలిపితే పర్యవసానాలు ఎలా ఉంటాయనే కోణంలో పార్టీలో చర్చ జరుగుతోంది. ఒకవేళ పార్టీ అభ్యర్థిని పోటీలో నిలిపితే తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెబుతున్న పది మంది ఎమ్మెల్యేలు ఎటు వైపు ఓటు వేస్తారనే ఆసక్తి నెలకొంది. మూడో అభ్యర్థిని పోటీలో పెడితే ఉన్న 27 మంది ఎమ్మెల్యేల్లో ఎవరైనా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడితే పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందనే ఆందోళన కూడా బీఆర్ఎస్ వర్గాల్లో కనిపిస్తోంది. అయితే ఈ విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నట్టు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పందించారు. రాజ్యసభ ఎన్నిక బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలపడంపై పార్టీ పరంగా ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వ్యాఖ్యానించారు. అదే సమయంలో చివరి నిమిషం వరకు తమ పార్టీ వ్యూహం గోప్యంగా ఉంటుందని వ్యాఖ్యానించారు.

# 4 దశల్లో 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు




హైదరాబాద్

ప్రజారవాణా వ్యవస్థను కాలుష్య రహితంగా మార్చేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల సరఫరా కోసం ఒలెక్ట్రా గ్రీన్‌టెక్-ఈవీ ట్రాన్స్, గ్రీన్‌సెల్ మొబిలిటీ సంస్థల్ని ఎంపిక చేయడంతో..2 వేల బస్సులను సరఫరా చేయాలని కోరుతూ లెటర్ ఆఫ్ అవార్డు దస్త్రంపై ఆర్టీసీ ఎండీ సంతకాలు చేశారు. సదరు సంస్థలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన తర్వాత అగ్రిమెంటు ప్రక్రియ పూర్తయితే బస్సుల తయారీ మొదలవుతుంది. 2026 సెప్టెంబరు, 2027 ఆగస్టు మధ్యకాలంలో ఇవి అందుబాటులోకి వస్తాయి.

**కేంద్రం నుంచి స్పష్టత వచ్చాకే..**

మహానగరాల్లో కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో పీఎం ఈ-డ్రైవ్ కింద తెలంగాణ ఆర్టీసీకి.. కేంద్రం 2 వేల బస్సులు మంజూరుచేసింది. అందులో 1,025 లోఫ్లోర్ నాన్ ఏసీ, 60 లోఫ్లోర్ ఏసీ బస్సుల తయారీ టెండరు ఒలెక్ట్రా గ్రీన్‌టెక్-ఈవీ ట్రాన్స్‌కు లభించింది. 915 స్టాండర్డ్ ఫ్లోర్ బస్సుల తయారీ టెండరు గ్రీన్‌సెల్ మొబిలిటీకి దక్కింది. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు అధికంగా ఉన్న దృష్ట్యా.. నడిపేందుకు స్టాండర్డ్ ఫ్లోర్ బస్సులు సౌకర్యవంతంగా ఉంటాయని ఆర్టీసీ భావించింది. అయితే..'ఈ ఏడాది అక్టోబరు 1 తర్వాత నగరాల్లో తిరిగే బస్సులన్నీ లోఫ్లోరే ఉండాలంటూ' కేంద్ర ఉపరితల రవాణాశాఖ ఇటీవల ఓ సర్క్యులర్ జారీచేయడం సంస్థను అయోమయానికి గురిచేసింది. ఈ నేపథ్యంలో స్పష్టతకోసం కేంద్రానికి ఆర్టీసీ ఎండీ కొద్దిరోజుల క్రితం లేఖ రాశారు. ఈ నేపథ్యంలో కేంద్రం నుంచి వచ్చే తుది నిర్ణయం ప్రకారమే బస్సుల్ని సరఫరా చేయాలని గ్రీన్‌సెల్ మొబిలిటీకి షరతు విధించినట్లు ఆర్టీసీ వర్గాల సమాచారం. కేంద్రం సాండర్డ్ ఫ్లోర్‌కు అంగీకరించకపోతే 915 బస్సుల్ని లోఫ్లోర్‌గానే తయారుచేసి ఇవ్వాలని కోరినట్లు తెలిసింది.

# యుద్ధ విధ్వంసం

-మొదటిపేజీ తరువాయి

కుమారుడు మొజ్తాబా ఖమేనీ ఎన్నిక కానున్నట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో సైనిక, ఆర్థిక వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేస్తామని ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) తీవ్రంగా హెచ్చరించింది.

**నిద్రలేపిన బాంబు దాడులు**

టెహ్రాన్‌లో తెల్లవారుజాము నుంచే అమెరికా–ఇజ్రాయెల్ బాంబు దాడులు ప్రారంభించాయి. గగనతలంలో యుద్ధ విమానాలు భారీ శబ్దాలతో దూసుకొచ్చాయి. రాజధాని మధ్యలో భవనాలు నేలమట్టమవుతున్న దృశ్యాలను ఇరాన్ టీవీలు చూపించాయి. షియాల కేంద్రమైన ఖోమ్‌తోపాటు పలు నగరాలపైనా దాడులు జరిగాయి.

టెహ్రాన్ తూర్పు ప్రాంతంలో ఉన్న ఇరాన్ సైనిక ప్రధాన కేంద్రంపై ఇజ్రాయెల్ 100 ఫైటర్ జెట్లతో 250 బాంబులు వేసింది. ఇక్కడే ఐఆర్‌జీసీ, ఖుద్స్ ఫోర్స్, నిఘా డైరెక్టరేట్, బసీజ్ పారామిలిటరీ ఫోర్స్, ఇరాన్ సైబర్ యూనిట్, ప్రత్యేక బలగాల యూనిట్, అంతర్గత భద్రత యూనిట్ ఉన్నాయి.

టెహ్రాన్ గగనతలంలో ఇరాన్ యుద్ధ విమానం యాక్–130ని తమ ఎఫ్–35తో కూల్చి వేశామని ఇజ్రాయెల్ వెల్లడించింది.

గత రెండు రోజుల్లో వేల మంది ఇరాన్ సైనికులను అంతమొందించామని ఇజ్రాయెల్ రమత్ డేవిడ్ ఎయిర్‌బేస్ కమాండర్ కర్నల్ అలెఫ్ తెలిపారు.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. హెజ్‌బొల్లా మిలిటెంట్లు తమపై చేసిన దాడులకు ప్రతీకారంగా ఈ దాడులు చేశామని ఇజ్రాయెల్ వెల్లడించింది. లెబనాన్‌లోని బాల్‌బెక్‌లో ఓ ఇంటిపై బాంబులు పడటంతో ఐదుగురు మృతి చెందారు. బీరుట్‌పైనా భారీగా వైమానిక దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఆరుగురు మరణించారు.

మంగళవారం రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్‌లోని ఇస్ఫహాన్‌లో ఉన్న క్షిపణుల నిల్వ, ఉత్పత్తి కేంద్రం ధ్వంసమైందని ఇజ్రాయెల్ వెల్లడించింది.

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎవరు ఎన్నికైనా వారిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ స్పష్టం చేశారు.

గత జనవరిలో ఇరాన్‌లో జరిగిన అల్లర్లను అణచివేసిన ఘటనల్లో పాల్గొన్న పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్ వాలంటీర్ బలగాలకు చెందిన భవనాలను కూల్చేశామని ఇజ్రాయెల్ తెలిపింది.

**అణ్వస్త్ర కేంద్రం ధ్వంసం**

టెహ్రాన్‌లో ఉన్న రహస్య అణ్వస్త్ర కేంద్రాన్ని మంగళవారం ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) వెల్లడించింది. 2025లో తాము చేసిన దాడుల్లో ధ్వంసమైన ఈ ప్లాంటును ఇరాన్ మళ్లీ నిర్మించుకుందని తెలిపింది. టెహ్రాన్ శివార్లలో ఉన్న ఈ ప్లాంటు పేరు మిన్జాదే అని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ తెలిపారు.

ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. తమ రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకున్నాయని ఇజ్రాయెల్ ప్రకటించింది. జెరూసలెంలో భారీపేలుళ్లు చోటుచేసుకున్నాయి.

పశ్చిమాసియాలోని మౌలిక వసతులపై ఇరాన్ దాడులు చేస్తోంది. సౌదీ అరేబియాలోని రస్ తనూరా చమురు శుద్ధి కేంద్రంపై మరోసారి డ్రోన్ దాడి చేసింది. అయితే ఎటువంటి నష్టం జరగలేదని, చమురు సరఫరాకు అంతరాయం కలగలేదని సౌదీ ప్రభుత్వం వెల్లడించింది.

దుబాయ్‌లోని అమెరికా కాన్సులేట్‌పైనా డ్రోన్లను ఇరాన్ ప్రయోగించింది. దీంతో ఆ భవనానికి కొంత నష్టం జరిగింది. బుధవారం ఉదయం బహ్రెయిన్ అంతటా ఎయిర్ సైరన్లు మోగాయి.

ఖతార్‌పైకి 2 బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. అందులో ఒకటి అల్–ఉదైద్ వైమానిక స్థావరంపై పడింది. అయితే ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

ఇరాన్‌కు మద్దతుగా ఇరాక్‌లోని సరయా ఆలియా అల్–దామ్ గ్రూపు.. జోర్డాన్‌పై డ్రోన్ దాడులు చేసింది. తమ దేశంవైపు దూసుకొచ్చిన ఇరాన్ బాలిస్టిక్ క్షిపణిని దేశంలోకి ప్రవేశించకముందే నాటో దళాలు కూల్చేశాయని తుర్కియే వెల్లడించింది. ఈ దాడిని నాటో దేశాలు ఖండించాయి. హర్మూజ్ జల సంధిలోని ఒమన్ ఉత్తర తీరంలో బ్రిటన్ వాణిజ్య నౌకపై ప్రొజెక్టైల్‌తో దాడి జరిగింది. దీంతో ఇంజిన్ గదిలో మంటలు చెలరేగాయి. అయితే ఎటువంటి నష్టం జరగలేదని సమాచారం.

**వేల లక్ష్యాలపై దాడులు**

ఇరాన్‌లోని 2,000 లక్ష్యాలపై ఇప్పటిదాకా దాడులు చేశామని యూఎస్ సెంట్రల్ కమాండ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు. ఇందుకోసం 2,000కుపైగా యూనిట్ల మందు గుండు సామగ్రిని వినియోగించామని వెల్లడించారు. ఇరాన్ వైమానిక దళాన్ని నిర్వీర్యం చేశామని, వందల బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లు, లాంచర్లను ధ్వంసం చేశామని వివరించారు. 500 బాలిస్టిక్ క్షిపణులను, 2,000 డ్రోన్లను ఇప్పటిదాకా ఇరాన్ ప్రయోగించిందని కూపర్ తెలిపారు.

**'గగనతల రక్షణ వ్యవస్థలను ఇరాన్ ఛేదించవచ్చు'**

గల్ఫ్ దేశాలకు తాము గగనతల రక్షణ వ్యవస్థలను అందిస్తున్నప్పటికీ ఇరాన్ క్షిపణులు వాటిని ఛేదించవచ్చని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేర్కొన్నారు. అయితే అమెరికా బలగాలను, మిత్ర దేశాలను రక్షించే విషయంలో ఎంతదాకైనా వెళ్తామని తెలిపారు. 'అంటే దీనర్థం మేం అన్నింటినీ ఆపేస్తామని కాదు. తీవ్ర దాడులకు ముందే గరిష్ఠంగా రక్షణ వ్యవస్థలను సమకూరుస్తాం' అని వివరించారు. యుద్ధం ఫలానా సమయంలో ముగుస్తుందని చెప్పలేమని వ్యాఖ్యానించారు. కొన్ని నెలలపాటు జరగవచ్చని అభిప్రాయపడ్డారు.

**84 డాలర్లకు చమురు ధర**

యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధర 84 డాలర్లకు చేరుకుంది. ఘర్షణ తలెత్తినప్పటి నుంచి ఇప్పటిదాకా 15శాతం పెరిగింది. 2024 జులై తర్వాత ముడి చమురు ధర ఈ స్థాయికి చేరుకోవడం ఇదే ప్రథమం.

**స్టాక్ మార్కెట్ల పతనం**

అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు పతనమవుతూనే ఉన్నాయి. చమురు ధరలు పెరగడంతో కార్పొరేట్ కంపెనీల లాభాలు ఆవిరి అవుతున్నాయి. ఫలితంగా మార్కెట్లు నేలచూపులు చూస్తున్నాయి. బుధవారం బీఎస్ఈ 1,100కుపైగా పాయింట్లు పతనమైంది.

**చైనా నౌకలకు అనుమతి**

హర్మూజ్ జలసంధి మీదుగా చైనా నౌకలనే ఇరాన్ అనుమతిస్తోంది. తమకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

**33 అంతర్జాతీయ విమానాల రద్దు**

శంషాబాద్‌లో దిగిన మూడు గల్ఫ్ సర్వీసులు యుద్ధం కారణంగా బుధవారం గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగించాల్సిన 33 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయని శంషాబాద్ విమానాశ్రయ అధికారులు పేర్కొన్నారు. వివిధ దేశాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 18 సర్వీసులు, శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 15 విమానాలు రద్దు చేసినట్లు తెలిపారు. 5 రోజుల తర్వాత గల్ఫ్ నుంచి మూడు ప్రత్యేక విమానాలు శంషాబాద్ చేరుకున్నాయి. జెడ్డా నుంచి ఇండిగో ఎయిర్‌లైన్స్, అబుధాబీ నుంచి ఎతియాద్ ఎయిర్‌లైన్స్, దుబాయ్ నుంచి ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణికులను తీసుకుని బుధవారం తెల్లవారుజామున శంషాబాద్‌కు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**అమెరికాతో చర్చలు లేవు**

అమెరికా, ఇజ్రాయెల్‌లకు సహకరిస్తే ఎవరినైనా శత్రువుగా భావిస్తామని ఇరాన్ ప్రకటించింది. యుద్ధంలో ఎటువైపు ఉంటారో తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అమెరికాతో చర్చలకు దిగి వచ్చే ఉద్దేశం తమకు లేదని ఖమేనీ సన్నిహితుడు మహ్మద్ మొఖ్బర్ తేల్చి చెప్పారు. వీలైనంత కాలం యుద్ధాన్ని కొనసాగిస్తామని ఇరాన్ అధికారిక టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులకు మద్దతుగా ఏమైనా మాట్లాడినా, చేసినా కఠినంగా శిక్షిస్తామని ఇరాన్ జ్యుడీషియరీ చీఫ్ ఘొలాంహుసేన్ హెచ్చరించారు.

## ఇరాన్ యుద్ధనౌకపై దాడి

దుబాయ్

హిందూ మహా సముద్రంలో అమెరికా కల్లోలం రేపింది. విశాఖపట్నం నుంచి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా–75ను బుధవారం జలాంతర్గామితో దాడిచేసి ముంచేసింది. దాడి సమయంలో నౌకలో 180 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో 32 మందిని శ్రీలంక భద్రతా దళాలు రక్షించాయి. 87 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. మిగిలిన వారు గల్లంతయ్యారు. దాడిని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ధ్రువీకరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత శత్రువుపై జరిగిన అతి పెద్ద దాడి ఇదేనని ఆయన పేర్కొన్నారు.

ఐరిస్ దేనాలో భారీ ఆయుధాలు, భూతలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణులు, నౌకా రక్షక క్షిపణులు, టోర్పిడోలు, హెలికాప్టర్ ఉన్నాయి. నౌకపై దాడికి సంబంధించిన వివరాలను శ్రీలంక పార్లమెంటులో విదేశాంగశాఖ మంత్రి విజిత హెరాత్ వెల్లడించారు. 'తెల్లవారుజామున 5.08 గంటలకు మా నౌకాదళం, కోస్టుగార్డుకు అత్యవసర సందేశం వచ్చింది. గాలెకు 40 నాటికల్ మైళ్ల దూరంలో ఐరిస్ దేనా అనే యుద్ధ నౌక మునుగుతోందని ఆ సందేశం సారాంశం. దీంతో వెంటనే అక్కడకు వెళ్లిన మా నౌకా, వైమానిక దళాలు సహాయక చర్యలు చేపట్టాయి. 32 మందిని రక్షించాయి. 87 మృత దేహాలను స్వాధీనం చేసుకున్నాయి. అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా.. నౌక ఎవరిదనే దానితో సంబంధం లేకుండా సహాయక చర్యలు చేపట్టాం. కాపాడిన వారిని తొలుత సదరన్ కమాండ్ ప్రధాన కార్యాలయం వద్దకు తీసుకెళ్లాం. ఆ తర్వాత గాలెలోని ఆసుపత్రిలో చేర్చాం. సదరన్ కమాండ్ కార్యాలయంవద్ద భద్రతను కట్టుదిట్టం చేశాం' అని హెరాత్ వివరించారు.

**ఐఆర్ఐఎస్ దేనా నావికుల భౌతికకాయాలను తరలిస్తున్న శ్రీలంక ఆరోగ్య పరిరక్షణ సిబ్బంది**

గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, ఏడుగురికి అత్యవసర చికిత్స అందిస్తున్నామని, మిగిలిన వారికి స్వల్పంగా గాయాలయ్యాయని శ్రీలంక ఆరోగ్యశాఖ అధికారి అనిల్ జసింఘె తెలిపారు.

ఐరిస్ దేనా యుద్ధ నౌకకు రక్షణగా వెళ్లిన ఐరిస్ మక్రాన్ నౌకపైనా ముందు రోజే దాడి చేసినట్లు సమాచారం.

ఇరాన్ యుద్ధ నౌకను తమ టోర్పిడో జలాంతర్గామి ముంచేసిందని పీట్ హెగ్సెత్ తెలిపారు. అంతర్జాతీయ జలాల్లో ఉండగానే ఈ దాడి చేశామని వెల్లడించారు. ఇప్పటిదాకా 17 ఇరాన్ నౌకలను ముంచేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు.

అమెరికా దాడితో మంటల్లో చిక్కుకున్న ఇరాన్ యుద్ధనౌక ఐఆర్ఐఎస్ దేనా

**మన దేశం నుంచే..**

అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, ఆ తర్వాత జరిగిన మిలాన్, హిందూ మహా సముద్ర నౌకాదళ సింపోజియంలలో పాల్గొనేందుకు ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా–75 విశాఖపట్నానికి ఫిబ్రవరి 17న వచ్చింది. ఈ మూడు కార్యక్రమాల్లో ఇరాన్ నౌకాదళ ప్రధానాధికారి షహ్రామ్ ఇరానీ పాల్గొన్నారు. భారత నౌకాదళ ప్రధాన అధికారి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠితో కలిసి సమీక్షలకు హాజరయ్యారు. ఇరాన్‌కు చెందిన కమాండర్ షేకతి నేతృత్వంలో నౌకా బృందం సిటీ పరేడ్‌లో పాల్గొంది.

**ఆధునిక డిస్ట్రాయర్ దేనా 75**

ఇరాన్ స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన యుద్ధ నౌకల్లో ఐరిస్ దేనా–75 ఒకటి. సుదీర్ఘ సముద్ర ప్రయాణాలకు అనుకూలంగా 1500 టన్నుల బరువుతో దీనిని తయారు చేశారు. మౌడ్జ్ తరగతికి చెందిన ఈ ఫ్రిగేట్‌ను 2021లో జలాల్లో ప్రవేశపెట్టారు. 300 కి.మీ. పరిధిలో 360 డిగ్రీలను కవర్ చేసే అధునాతన రాడార్ వ్యవస్థను ఇది కలిగి ఉంది.

**నాడు పాక్ ఘాజీ ప్రయత్నాన్ని తిప్పికొట్టిన భారత్**

1971 డిసెంబరు 4వ తేదీన పాకిస్థాన్ జలాంతర్గామి పీఎన్ఎస్ ఘాజీని భారత నౌకా దళం విశాఖపట్నం సమీపంలో సముద్ర జలాల్లో ముంచేసింది. వాస్తవానికి పాక్ జలాంతర్గామి.. భారత్ యుద్ధ నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై దాడి చేసి ముంచేయడానికి వచ్చింది. భారత నిఘా విభాగం దీనిని పసిగట్టింది. వెంటనే భారత నౌకా దళం డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ రాజ్‌పుత్‌ను రంగంలోకి దింపింది. అది నీటి లోతుల్లోకి టోర్పిడోలను పంపి పాక్ జలాంతర్గామిని ముంచేసింది. దీంతో 93 మంది పాక్ నౌకాదళ సిబ్బంది మృతి చెందారు.

## రాజ్యసభ బాటలో నితీశ్?

పట్నా/న్యూఢిల్లీ



బిహార్ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయా? జేడీ(యూ) సారథి నితీశ్ శకానికి తెర పడనుందా? ఏకంగా పదిసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టి రికార్డు సృష్టించిన ఆయన గద్దె దిగనున్నారా? సీఎం పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు ఎన్నికై హస్తిన వెళ్లనున్నారా? ముఖ్యమంత్రి పదవిని బీజేపీకి అప్పగించి, బదులుగా తన కుమారున్ని ఉప ముఖ్యమంత్రి స్థానంలో కూచోబెట్టనున్నారా? ఈ మేరకు వెలువడుతున్న వార్తలు, ఊహాగానాలు సంచలనం రేపుతున్నాయి. నితీశ్‌కుమార్ రాజకీయ వారసునిగా ఆయన తనయుడు నిశాంత్ కుమార్ పేరు కొంతకాలంగా తెరపైకి వస్తోంది. నిశాంత్ త్వరలో రాజకీయ తీర్థం పుచ్చుకుంటారని జేడీ(యూ) నేత, రాష్ట్ర మంత్రి శ్రవణ్‌కుమార్ మంగళవారమే ప్రకటించారు కూడా. ఆయన్ను ఎన్డీఏ తరఫున రాజ్యసభకు పంపనున్నట్టు ఆ వెంటనే వార్తలొచ్చాయి. కానీ బుధవారం ఉదయానికల్లా పరిస్థితి మారిపోయింది. సీఎం పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లాలని నితీశ్ నిర్ణయించుకున్నట్టు మీడియా సంస్థల్లో వరుస కథనాలు మొదలయ్యాయి. కుమారుని రాజకీయ భవితవ్యం కోసమే నితీశ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు అవి చెప్పుకొచ్చాయి. సీఎం పదవిని బీజేపీకి అప్పగించేలా, బదులుగా నిశాంత్‌కు డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టేలా ఒప్పందం కుదిరిందని పేర్కొన్నాయి. రాజ్యసభకు వెళ్లే అంశాన్ని నితీశ్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు రాష్ట్ర మంత్రి విజయ్‌కుమార్ చౌధురి స్పష్టం చేశారు. నిశాంత్ రాజకీయ రంగ ప్రవేశానికి కూడా రంగం సిద్ధమైందని ఆయన చెప్పారు. గురువారం ఉదయం 11.30కు నితీశ్ అసెంబ్లీకి వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నట్టు జేడీ(యూ) నేతలను ఉటంకిస్తూ విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. బీజేపీ నూతన అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా బిహార్ నుంచే రాజ్యసభ బరిలో దిగుతుండటం తెలిసిందే. "నబీన్‌తో పాటుగా నితీశ్ కూడా నామినేషన్ వేయనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది"అని వివరించాయి. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక, అంటే మార్చి 16 అనంతరం సీఎం పదవికి నితీశ్ రాజీనామా చేయొచ్చని తెలిపాయి. బుధవారం పట్నాలో నెలకొన్న రాజకీయ హడావుడి కూడా ఈ దిశగా పలు సంకేతాలిచి?చంది. జేడీ(యూ) వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా హుటాహుటిన ఢిల్లీ నుంచి పట్నా చేరుకుని నితీశ్‌తో మూడు గంటలకు పైగా సుదీర్ఘ మంతనాలు జరిపారు. బీజేపీ నుంచి సీఎం పదవి చేపట్టేది ఎవరన్న చర్చ కూడా ఇప్పటికే జోరందుకుంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 సీట్లకు గాను బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ఏకంగా 202 స్థానాలతో ఘనవిజయం సాధించడం తెలిసిందే. బీజేపీకి 89 స్థానాలు రాగా భాగస్వామ్య పక్షాలైన జేడీ(యూ) 85, లోక్ జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్) 19 స్థానాలు నెగ్గాయి. సంఖ్యా బలం రీత్యా బిహార్‌లో ఎన్డీఏ కూటమికి నాలుగు రాజ్యసభ స్థానాలు దక్కడం ఖాయం. వాటిలో బీజేపీ తన రెండు స్థానాలకు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది. జేడీ(యూ) ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోకున్నా కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్‌ను మరోసారి కొనసాగించడం ఖాయమైంది. రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ల దాఖలుకు గురువారమే చివరి తేదీ.

## నేడు ప్రధానితో ఫిన్లాండ్ అధ్యక్షుడి భేటీ

### నాలుగు రోజుల పర్యటనకు వచ్చిన అలెగ్జాండర్ స్టబ్

న్యూఢిల్లీ: భారత్‌లో నాలుగు రోజుల పర్యటనకు గాను ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ బుధవారం ఢిల్లీకి చేరుకున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తృతం చేసుకోవడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటన చేపట్టారు. ఢిల్లీకి చేరుకున్న ఆయనకు విమానా శ్రయంలో విదేశాంగ శాఖ సహాయమంత్రి కృతి వర్ధన్‌సింగ్ స్వాగతం పలికారు. స్టబ్ గురువారం ప్రధాని మోదీతో సమావేశ మవుతారు. ఈ సందర్భంగా పలు ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. గురువారం సాయంత్రం ప్రారంభమయ్యే రైజినా డైలాగ్ సదస్సులో స్టబ్ ముఖ్య అతిథిగా హాజరై కీలక ఉపన్యాసమిస్తారు. స్టబ్ వెంట మంత్రులు, సీనియర్ అధికారులు, వ్యాపార వేత్తలతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం వచ్చింది. అలెగ్జాండర్ స్టబ్ రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌లతోనూ భేటీ అవుతారు. శుక్రవారం ముంబైలో వ్యాపారవేత్తలతో సమావేశమవుతారు. శనివారం తిరిగి స్వదేశానికి పయనమవుతారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఫిన్లాండ్ ప్రధాని పెట్టెరి ఓర్పో పాల్గొనడం తెల్సిందే. కొన్ని వారాల వ్యవధిలోనే ఆ దేశాధ్యక్షుడు కూడా భారత్ రావడం గమనార్హం.

## ఈ ఎన్నికల్లో విజిల్ మారుమోగుతుంది

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తనకు, తనను ప్రేమించే వారికి భావోద్వేగమని ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికలు మిగతా పార్టీ వారికి సాధారణమే అన్నారు. తమకు మాత్రం ఒక భావోద్వేగమని వ్యాఖ్యానించారు. తంజావూరు జిల్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పార్టీ మేనిఫెస్టోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో ఢిల్లీ టీమ్ బీజేపీతో పాటు అన్ని జట్లను టీవీకే ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐపీఎల్ క్రికెట్‌లో తమిళనాడు చెన్నై సూపర్ కింగ్స్‌కు విజిల్ వేస్తే ఈ ఎన్నికల్లో టీవీకే విజిల్ గుర్తు మారుమోగుతుందని అన్నారు. ప్రజలకు తనతో ఉన్న అనుబంధాన్ని ఎవరూ విడదీయలేరని అన్నారు. ఈ సందర్భంగా తాను అధికారంలోకి వస్తే ఏమేం చేస్తానో హామీలు ఇచ్చారు. రెండెకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతు బిడ్డల ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. అయితే ఆ కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదనే నిబంధనను కూడా ఆయన స్పష్టం చేశారు. ఉన్నత విద్య కోసం భారీగా ఖర్చు చేయలేని పేద కుటుంబాలకు సహకరించాలనేది తన ఉద్దేశమని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్‌కు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో ఐదు రోజులుగా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోన్న విషయం తెలిసిందే. మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చని ఇటీవల ట్రంప్ ప్రక టించారు. అదే సమయంలో అమెరికా వద్ద ఉన్న క్షిపణి, ఆయుధ నిల్వలు తగ్గుతున్నట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ అత్యవసర సమావేశానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. రక్షణ రంగ కాంట్రాక్టర్లు, ఇతర ఉన్నతాధికారులను ట్రంప్ శ్వేతసౌధానికి ఆహ్వానించినట్లు అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై వారితో ఆయన చర్చించే అవకాశాలున్నాయి.

## 'రాజ్యసభ' బరిలో హేమాహేమీలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ తన అభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తోంది. మహారాష్ట్ర నుంచి ఖాళీ అవుతున్న ఏడు స్థానాలకు గాను నలుగురు కీలక నేతలను బరిలోకి దించుతున్నట్లు బుధవారం పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. ఈ జాబితాలో కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, ప్రముఖ నేతలు మాయా చింతామన్ ఇవ్నతే, రాంరావు వాడ్కుటేలకు చోటు దక్కింది. మార్చి 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ తన పట్టును నిరూపించుకునే దిశగా అడుగులు వేస్తోంది. మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు సంబంధించి కూడా బీజేపీ తొమ్మిది మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. బీహార్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో పాటు శివేష్ కుమార్‌లను బరిలోకి దించారు. నితిన్ నబిన్ నియామకం పార్టీలో సరికొత్త చర్చకు దారితీసింది. గత జనవరిలో జె.పి. నడ్డా స్థానంలో బాధ్యతలు చేపట్టిన 45 ఏళ్ల నబిన్, బీజేపీలో మూడవ తరం నాయకత్వ ఎదుగుదలకు నిదర్శనంగా నిలిచారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె. అద్వానీ వంటి దిగ్గజాల మార్గదర్శకత్వంలో ఎదిగి, నేడు ప్రధాని మోదీ, అమిత్ షా నాయకత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన నబిన్, ప్రస్తుతం బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హర్యానాలో రాజ్యసభ అభ్యర్థిగా కర్నాల్ మాజీ ఎంపీ సంజయ్ భాటియాను పార్టీ ఎంపిక చేసింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు అత్యంత సన్నిహితునిగా పేరున్న భాటియా, తనలాంటి సాధారణ కార్యకర్తకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఉండటంతో భాటియా ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఇక అస్సాం నుంచి తెరష్ గోవాలా, జోగెన్ మోహన్; ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీ వర్మ, ఒడిశా నుంచి ఆ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మన్మోహన్ సామల్, సుజిత్ కుమార్‌లను బీజేపీ అధిష్టానం నామినేట్ చేసింది.

## పశ్చిమాసియా యుద్ధంలోకి పాకిస్థాన్!

**ఇస్లామాబాద్:** పశ్చిమాసియా యుద్ధంలోకి తాము కూడా దిగే పరిస్థితి రావచ్చని పాకిస్థాన్ సంకేతాలు ఇచ్చింది. సౌదీ అరేబి యాతో తమకు ఉన్న ద్వైపాక్షిక రక్షణ ఒప్పందాన్ని కారణంగా చూపింది. ఈ ఒప్పందం నాటోను పోలి ఉంటుంది. ప్రతీకార దాడుల్లో ఇరాన్‌ను లక్ష్యంగా పెట్టుకున్న గల్ఫ్ దేశాల్లో సౌదీ అరేబియా ఒకటి. సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించవద్దని ఇరాన్‌ను హెచ్చరించినట్టు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ చెప్పారు. సౌదీ అరేబియాతో తమకు రక్షణ ఒప్పందాన్ని ఉన్నట్టు ఇరాన్‌కు అర్థమయ్యేలా చేశానని దార్ అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించిన తర్వాత మొదలైన ఇరాన్ యుద్ధానికి కూడా ఈ రక్షణ ఒప్పందం వర్తిస్తుందని స్పష్టంగా తెలిపారు. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య మొదలైన ఘర్షణ ఇతర దేశాలనూ తాకిన విషయం తెలిసిందే. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలు, ఇంధన మౌలిక వసతులపై ఇరాన్ దాడులు చేసింది. మంగళవారం రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సీఐఏ ప్రధాన కార్యాలయం (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ప్రధాన కేంద్రం)పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. ఒక రోజు ముందు సౌదీ అరేబియాలోని అతిపెద్ద రిఫైనరీలలో ఒకటైన రాస్ తనూరా చమురు శుద్ధి కేంద్రంపై దాడి జరిగింది. దాంతో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పాకిస్థాన్–సౌదీ అరేబియా మధ్య ఉన్న రక్షణ ఒప్పందం రియాద్‌పై ప్రభావం చూపిందని, భారీ దాడులు జరగకుండా చేసిందని దార్ చెప్పారు. ఇతర దేశాల కంటే సౌదీ అరేబియాపై దాడులు తక్కువగా జరిగాయని ఆయన తెలిపారు. దీనికి ప్రతిగా సౌదీ భూభాగాన్ని ఇరాన్‌పై దాడులకు వినియోగించరాదని హామీ ఇవ్వాలని టెహ్రాన్ కోరిందని దార్ తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో సౌదీ–పాక్ మధ్య కుదిరిన నాటో తరహా రక్షణ ఒప్పందం ప్రకారం.. ఒక దేశంపై దాడి జరిగితే అది ఇరు దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు.

## సంపాదకీయం

# 400 కోట్ల బంగారం ఎక్కడ


పోలీసుల ఎదుట కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ కుదెలైపోయింది. ఇప్పటికే వందలాది మంది మావోలు మృత్యువాత పడగా, పలువురు అగ్రనేతలు పోలీసులు ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీ, మల్ల రాజిరెడ్డి, మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న, నరసింహారెడ్డి వంటి అగ్రనేతలంతా లొంగిపోవడంతో ఇక ఆ పార్టీ దేశంలో కనుమరుగవ్వడం ఖాయమనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో వారు పార్టీ కోసం సేకరించిన డబ్బు, నగలు ఎక్కడున్నాయనే విషయంలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.కేవలం డబ్బు, బంగారమే కాకుండా మావోయిస్టులకు సంబంధించిన పలు విలువైన డ్యాక్యుమెంట్లు, ఆధునిక ఆయుధాలు అడవుల్లో రహాస్య ప్రదేశాల్లో దాచి ఉంచినట్లు ప్రచారం సాగుతోంది. వాటి వివరాలను సేకరించడం కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలు మావోయిస్టు పార్టీ అగ్రనేతలను తీవ్రంగా ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల్లో అగ్రనేతలుగా ఉన్నవారంతా ప్రస్తుతం పోలీసుల సమక్షంలో ఉన్నారు. దీంతో పార్టీ నిధులు, నిల్వల గురించి వారికి తెలిసి ఉంటుందన్న కోణంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికోసం కేంద్ర నిఘా సంస్థలు ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నాయి. కేంద్ర నిఘా వర్గాలకు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ), రిసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా), ఆర్మీ ఇంటెలిజెన్స్‌తో పాటు కేంద్ర సాయుధ బలగాలకు చెందిన సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ తదితర బృందాలు ఇప్పటికే వారిని పలు విషయాలపై ప్రశ్నిస్తున్నాయి. గడచిన ఆరు నెలల కాలంలో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలు ఒక్కరొక్కరుగా లొంగిపోతున్న విషయం తెలిసిందే. వారు లొంగిపోతున్న సమయంలో కొంతమది నేతలు తమ వద్ద ఉన్న ఆయుధాలు, నగదు, డబ్బు పార్టీ అధీష్టానానికి అప్పగించి వచ్చినట్లు చెబుతున్నారు. మరికొంతమంది ఆయుధాలతో లొంగిపోయినప్పటికీ పార్టీకి చెందిన నిధులు, బంగారం మాత్రం అడవుల్లో ఉన్న క్యాడర్ కు అప్పగించి వచ్చినట్లు చెబుతున్నారు. ఇటీవల లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యులు, పొలిట్‌బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. తాము ఆయుధాలతో విప్లవం రాదు అని నమ్మాం కనుక తమ వద్ద ఉన్న ఆయుధాలతో లొంగిపోయామని, అయితే ఇంకా పార్టీలో ఉన్న క్యాడర్ అడవుల్లో ఉండి పోరాడేందుకు సిద్ధంగా ఉండటంతో తన వద్ద ఉన్న ఆరుకోట్ల రూపాయల నగదు, ఆరు కిల్లో బంగారం పార్టీ నేతలకు అప్పగించి వచ్చినట్లు స్పష్టం చేశారు. దాన్ని భూతల్లి కడుపులోనే దాస్తామని కూడా ఆయన వెల్లడించారు. మావోయిస్టు పార్టీ వద్ద పెద్ద ఎత్తున ఆయుధాలతోపాటు వందల కోట్ల రూపాయలు, అంతకు మించి విలువైన బంగారం ఉందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవలి కాలంలో మావోయిస్టు అగ్రనేతల్లో ఒకరు, పీఎల్‌జీఏ కమాండర్ అయిన బార్సేదేవాను పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో తెలంగాణ చరిత్రలోనే మొదటి సారిగా మావోయిస్టు డంప్ నుంచి రూ.20 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. అలాగే 48 అత్యంత అధునాతన ఆయుధాలు పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. మావోయిస్టులు కొవిడ్ సమయంలో తమ వద్ద ఉన్న కోట్లాది రూపాయల నగదును బంగారం రూపంలోకి మార్చినట్లు తెలుస్తోంది. ఝార్ఖండ్, ఛత్తీ?సగఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఒడిసా, ఏపీ తదితర రాష్ట్రాల్లోని కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తల నుంచి మావోయిస్టులు పార్టీ ఫండ్ సేకరించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని కేంద్ర కమిటీకి పంపిస్తుంటారు. పార్టీకి నిధుల సేకరించడానకి విస్తృత నెట్‌వర్క్ ఉందని జాతీయ విచారణ సంస్థ (ఎన్ఐఏ) ధృవీకరించింది. ఈ క్రమంలోనే సుమారు రూ.400 కోట్ల విలువైన నగదును బంగారం రూపంలోకి మార్చినట్లు తెలుస్తోంది. అయితే అది ఎవరివద్ద ఉందనేది ప్రస్తుతం సస్పెన్స్..ఇక బీజాపూర్ పోలీసులు మూల్‌వాసీ బచావో మంచ్ (ఎంబీఎం) సభ్యులు ఇద్దరు మావోయిస్టుకు పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలో రూ.6 లక్షలు డిపాజిట్ చేస్తుండగా అరెస్టు చేశారు. మజ్దూర్ సంఘటన సమితి (ఎంఎస్ఎస్) సభ్యులు కొందరు నిధులు సేకరించి, బ్యాంకుల్లో డిపాజిట్లు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. గతంలో మావోయిస్టు స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడైన ప్రద్యుమ్నశర్మ బంధువు ఒకరు చెన్నైలోని వైద్య కళాశాలలో చేరగా, ఆమె ఫీజుకు కావాల్సిన కోటి 13 లక్షలను బ్యాంకు ఖాతాల ద్వారా ఇచ్చినట్లు ఎన్ఐఏ గుర్తించడం సంచలనంగా మారింది. పార్టీ సానుభూతి పరుల వద్దే ఇంత సొమ్ము ఉంటే ఇంకా పార్టీ డంపులలో ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. మావోయిస్టు పార్టీ నోట్ల మార్పిడి సమయంలో తీవ్రంగా నష్టపోయినట్లు పార్టీ అగ్రనేతలు చెబుతున్నారు. సుమారు రూ.200 కోట్ల వరకు పాత నోట్లను మార్పిడి చేసేందుకు పార్టీ అగ్రనాయకత్వం ప్రయత్నించినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో కొంతమొత్తాన్ని మార్చినప్పటికీ మిగతది సాధ్యం కాలేదని చెబుతున్నారు. నోట్ల మార్పిడి కోసం పార్టీ సానుభూతిపరులు, ఇతర వర్గాల వారికి పార్టీ నగదును అప్పగించగా వారు డబ్బును మార్చినప్పటికీ తిరిగి పార్టీకి ఇవ్వలేదన్న ప్రచారం ఉంది. దీన్ని అగ్రనేత ఒకరు ధృవీకరించారు కూడా. అలా పెద్దమొత్తంలో పార్టీ ఆర్థికంగా నష్టపోయినట్లు నేతలు చెబుతున్నారు.మావోయిస్టు పార్టీ వద్ద సుమారు400 కిలోల బంగారం ఉండి ఉంటుందని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. అయితే దాన్ని ఎక్కడ దాచారనేది ప్రస్తుతం చర్చనీయంశంగా మారింది. బంగారాన్ని అంతా అడవుల్లోని డంపు ల్లో దాచి ఉండటారని కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాదాపు రూ.500 కోట్ల బంగారం మావోయిస్టు పార్టీ వద్ద ఉందనే అనుమానంతో ఆయా సంస్థలు మావోయిస్టులను ప్రశ్నిస్తున్నాయి. అయితే పార్టీ అగ్రనేతలు పార్టీ నిలువుల గురించి నోరు తెరుస్తారా? లేదా అనేది ప్రస్తుతం మిలియన్ డాలర్ల ప్రశ్న.

# యుద్ధం అక్కడ నష్టం ప్రపంచమంతటా!



ఐరాస ప్రక్షకపాత్రను వహిస్తోంది. ఇరాన్‌పై రెండు దేశాల ముప్పేట దాడి విషయంలో అమెరికన్ ట్రంప్- ఇజ్రాయిల్ నేతన్యాహూ ద్వయాన్ని ఒప్పించగల మధ్యవర్తిత్వం చేసే దేశాలు కరువైనాయి. నిరాయుధీకరణ నిత్య మంత్రం కావాలని ఐరాస బోధించడం మినహా చేసేది ఏమీ కనిపించడం లేదు. ఆయుధాలు, యుద్ధ వ్యాప్తి నిరోధక చర్యలు సాకారం కావాలని ఆకాంక్షిస్తున్న ఐరాస నేటి ఇజ్రాయిల్-అమెరికా సైనిక దాడులను ఆపమని ఒక్క మాట కూడా ఎనలేని నిస్సహాయ దుస్థితిలో ఉన్నది. ప్రపంచ శాంతి నెలకొనాలనే సదుద్దేశంతో 2022 నుంచి ఐరాస ప్రతి ఏట "అంతర్జాతీయ నిరాయుధీకరణ, వ్యాప్తి నిరోధక అవగాహన దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డిస్ఆర్మమెంట్ అండ్ నాన్-ప్రొలిఫరేషన్ అవేర్‌నెస్)" పాటించడం జరుగుతుంది. అణ్వాయుధాలు, రసాయన, జీవాయుధాల వల్ల కలిగే అపార నష్టాలను అవగాహన పరుస్తూ నిరాయుధీకరణ సూత్రాలను వ్యాప్తి చేస్తున్నది. సామూహిక వినాశన ఆయుధాల వ్యాప్తిని కట్టడి చేయడం ద్వారా అంతర్జాతీయ భద్రత, మానవాళి రక్షణ, శాంతి నెలకొంటాయని ప్రచారం నిర్వహిస్తున్నారు. 1945లో హిరోషిమా, నాగసాకిలపై జరిగిన అణు బాంబు దాడుల విధ్వంసంతో 2 లక్షల ప్రజలు మరణించగా, లక్షల మంది దీర్ఘకాలిక నష్టాలను కూడా నమోదు చేసుకున్నారు. 1945లో ప్రారంభమైన అణ్వాయుధ పరీక్షలు, దాదాపు నేటికీ 2,000 వరకు అణు పరీక్షలు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 24 ఫిబ్రవరి 2022లో ప్రారంభమైన ఉక్రెయిన్- రష్యా యుద్ధం గత నాలుగేళ్లుగా కొనసాగుతోంది. అదే విధంగా 07 అక్టోబర్ 2023 నుంచి పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి అంతం కనిపించడం లేదు. నేడు ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా మరో యుద్ధం కొనసాగిస్తూ మిసైల్స్ వర్షంతో మధ్య ప్రాచ్యం మంటల్లో భగ్గుమంటోంది. గల్ఫ్ దేశాల ఆకాశం బాంబు పేలుళ్లతో నల్లటి కారుమబ్బులతో నిండి ఉన్నది. నగరాలు, సైనిక స్థావరాలు, చమురు శుద్ధి కేంద్రాలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా భీకర బాంబుల దాడితో ప్రపంచ శాంతి గాల్లో దీపమైంది. 3వ ప్రపంచ యుద్ధం రానుందా అనే వాదనలు బలపడుతున్నాయి. పిల్లిని గదిలో బంధించి కొడితే గత్యంతరం లేక తెగబడి ఎదురు తిరుగుతుందనే విషయం మనకు తెలుసు. నేడు ఇరాన్ పరిస్థితి కూడా అలాగే ఉన్నది. ఇరాన్ అణు కార్యక్రమం మింగుడుపడని ఇజ్రాయిల్, అమెరికాకు సంయుక్తంగా భీకర సైనిక దాడులు చేసి ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని మట్టుపెట్టడంతో పాటు ఖమేనీ సమీప బంధువులు/కుటుంబ సభ్యులు, అగ్ర నేతలు, ఉన్నత సైనిక అధికారులు, సహాయకులు కలుపుకొని ఇప్పటికీ 800లకు పైగా నిండు ప్రాణాలను కోల్పోయారు. 1989 నుంచి నిన్నటి వరకు ఇరాన్ సుప్రీమ్ నాయకుడిగా ముడున్నర దశాబ్దాలకు పైగా తిరుగులేని నాయకుడిగా శాసించడం చూసాం. ఇరాన్‌లో పార్లమెంట్, న్యాయవ్యవస్థ, పోలీస్ విభాగం, మీడియా, మతపరమైన వర్గాలను తన అదుపులో ఉంచుకొని ప్రత్యర్థులను అక్రమంగా అరెస్టులు చేయడం, మానవ హక్కులను హననం చేయడం, మహిళా స్వేచ్ఛకు సంకెళ్లు వేయడం, వ్యతిరేక ఉద్యమాలను అణచివేయడం తీవ్ర స్థాయిలో జరిగి పోయింది. ఇరాన్‌కు చెందిన వ్యూహాత్మక మిలటరీ, వైమానిక, నావికా కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని వేల బాంబులను ఇజ్రాయిల్-అమెరికాలు వేస్తున్నాయి. పశ్చిమాసిమాలో ఉద్రిక్తత నెలకొంది. ఈ భీకర యుద్ధంతో ప్రపంచ దేశాల్లో చమురు ధరలు బంగారం వలె ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇరాన్‌లో నిరంకుశ పాలన అంతం అయ్యిందని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం వచ్చిందని ఇరానియన్ ప్రజలకు ట్రంప్ ఉచిత సలహా ఇస్తున్నారు. ఈ యుద్ధం ఇలాగే మరి కొన్ని వారాలు కొనసాగుతుందని నెతన్యాహు-ట్రంప్ ద్వయం ప్రకటిస్తున్నారు. రోజు రోజుకు యుద్ధం ముదురుతోంది. చమురు కేంద్రాలు భగ్గుమంటున్నాయి. "ఆపరేషన్ రైజింగ్ లయన్" పేరుతో ఇజ్రాయిల్ చేపట్టిన దాడులు ఇరాన్ అణుకేంద్రాలు, సైనిక స్థావరాలను నేలమట్టం చేసాయి. ప్రతీకార జ్వాలలతో రగులుతున్న ఇరాన్ రగిలి పోతూ అమెరికా సైనిక స్థావరాలున్న 8 దేశాలపై ఏకకాలంలో దాడులు చేసింది. నేడు ఇరాన్ చేసిన ఎదురు దాడుల్లో బెహ్రెయిన్, కువైట్, ఓమన్, ఖతార్, సౌధీ అరేబియా, యూఏఈ దేశాల చమురు శుద్ధి కేంద్రాలు ప్రభావితం అయ్యాయి. నేడు ఇరాన్ పక్షాన మిలిటెంట్ గ్రూపులు కూడా రంగంలోకి దిగుతున్నాయి. అమెరికా చర్చలకు సిద్ధమని ప్రకటించినా ఇరాన్ ససేమీరా అంటోంది. 'స్ట్రేట్ ఆఫ్ హార్మోజ్' జల సంధి సముద్ర రవాణా మార్గాన్ని ఇరాన్ మూసి వేయడంతో ప్రపంచ దేశాల 20 శాతం చమురు సరఫరా ఆగి పోయింది. దీనితో ప్రపంచ దేశాల్లో, ముఖ్యంగా భారత్, చైనా, జపాన్ లాంటి దేశాలకు చమురు రవాణా ఆగి పోయింది. 9 కోట్లకు పైగా జనాభా కలిగిన ఇరాన్‌కు 6.10 లక్షల క్రియాశీలత సైన్యం ఉన్నది. 28 ఫిబ్రవరి రోజున ఇజ్రాయిల్ చేసిన సైనిక దాడుల్లో అపార ప్రాణ ఆస్తి నష్టాలు నమోదు అవుతున్నాయి. అమెరికా ప్రారంభించిన "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" ఫలితంగా ఇరాన్ మంటల్లో చిక్కుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా వైమానిక, సముద్ర తలాల మీదుగా ముప్పేట దాడులు కొనసాగుతున్నాయి. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నామని అనుకున్న అమెరికా-ఇజ్రాయిల్ దేశాలు తీవ్ర బాంబు ఇరాన్ ప్రతీకార దాడులను ఎదుర్కొంటున్నాయి. భారతదేశ చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతుల మీదనే ఆధారపడి ఉన్నది. హార్మోజ్ జల సంధి మూసి వేయడంతో బ్యారెల్ ముడి చమురు ధరలు 80 డాలర్లకు చేరిందని, రానున్న రోజుల్లో మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. దీనితో పాటు గ్యాస్, ఖనిజాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, బంగారం, వెండి, వ్యవసాయ పరికరాలు, సన్‌ఫ్లవర్ ఆయిల్, సబ్బులు, తలనూనె, ఎరువులు, బిస్కెట్లు, షాంపులు లాంటి అనేక నిత్యావసర సరుకుల దిగుమతులు భారమై, రవాణా దూరమై ధరలు పెరగనున్నాయి. ఈ జల సంధిని మూసివేయడంతో 13 దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు భారమై పోతున్నాయి. భారత్ రోజుకు వినియోగించే 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లు ఈ జల సంధి నుంచి మాత్రమే సరఫరా అవుతున్నాయి. ప్రస్తుతం 25 రోజులకు సరిపడా ముడి చమురు నిల్వలు ఉండగా, మరో 25 రోజులకు సరిపడా చమురు రవాణా మార్గంలో ఉన్నాయని భారత ప్రభుత్వం వెల్లడిస్తున్నది. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికాలతో దగ్గరి సంబంధాలను కొనసాగిస్తున్న భారత్ నేడు ఈ దేశాలను సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యల పరిష్కరించుకోవాలని ప్రకటన చేయడం మినహా మరో మార్గం కనిపించడంతో లేదు. ట్రంప్-నెతన్యాహు ద్వయానికి సత్వరమే సద్దుది కలగాలని, ఇరాన్ కూడా సంయమనం పాటించాలని కోరుతున్నది. ఏది ఏమైనా "అంతర్జాతీయ నిరాయుధీకరణ, వ్యాప్తి నిరోధక అవగాహన దినం" వేదికగా నేటి యుద్ధం మరింత తీవ్ర రూపం దాల్చి మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీయవద్దని ఆశిద్దాం. .

# సమగ్ర విద్యతోనే సమసమాజం



విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే జ్ఞాన ప్రక్రియ. అది కేవలం పాఠశాలల్లో, కళాశాలలో పుస్తకాలు చదవడం మాత్రమే కాదు, మనస్సును, ఆలోచనలను, ప్రవర్తనను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అతి పెద్ద జీవన పద్ధతి. విద్య అనేది మనిషిని లోపల నుంచి మార్చే మహోన్నత మార్గం. నైపుణ్యంతో ముందుకు నడిపిస్తుంది, నీతి విలువలతో సరైన మార్గం చూపిస్తుంది. నవచైతన్యంతో ప్రపంచాన్ని మార్చే ధైర్యం ఇస్తుంది. ఈ మూడు లక్షణాలు కలిసినప్పుడే వ్యక్తి సంపూర్ణంగా ఎదుగుతాడు. సమాజం అభివృద్ధి చెందుతుంది. దేశం ముందుకు సాగుతుంది.విద్య అనేది వ్యక్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. ఇది కేవలం పుస్తకాల జ్ఞానం లేదా పరీక్షల మార్కుల వరకే పరిమితం కాదు. నిజమైన విద్య అంటే మనిషి ఆలోచనా విధానాన్ని మార్చేశక్తి, జీవితాన్ని సార్థకం చేసే మార్గదర్శకం.నేటి వేగవంతమైన ప్రపంచంలో నైపుణ్యాలు, నీతి, నవచైతన్యం వంటి మూడు ముఖ్యాంశాలు ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరమైనవి. ఇవన్నీ కలిగినప్పుడు మాత్రమే వ్యక్తి సంపూర్ణ వికాసం సాధ్యమవుతుంది. ఈ పరిపూర్ణతను అందించే మార్గమే సమగ్ర విద్య. కానీ పుస్తకాల్ని కంఠస్థం చేసే విద్యతో ఉద్యోగాలు కూడా రాకపోవడం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి. కాబట్టే విద్యా వ్యవస్థ నైపుణ్యాల పెంపువైపు మళ్లాలి. పాఠశాల స్థాయినుండే ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ప్రయోగాలు, ప్రాక్టికల్ శిక్షణ, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను బలపరచాలి. నైపుణ్యం ఉన్న విద్యార్థి ప్రపంచంలో ఎక్కడైనా అవకాశాలను సృష్టించగలడు. నీతి వ్యక్తిత్వ వికాసానికి నిత్యావసరం, నైపుణ్యాలు ఉన్నప్పటికీ విలువలు లేకపోతే వ్యక్తి సమాజానికి హానికరుడు అయిపోతాడు. నీతి అనే విలువ మనిషిని లోపలినుంచి మార్చుతుంది. నిజాయితీ, దేశభక్తి, బాధ్యతా భారతం, పరస్పర గౌరవం, కరుణ, సేవాభావం ఇవన్నీ నీతి ద్వారా వచ్చే అంశాలు. ప్రస్తుత కాలంలో విలువలు తగ్గిపోతున్నాయని మనం ప్రతిరోజూ చూస్తున్నాం. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవత్వం తగ్గిపోకుండా చూసుకోవడం కూడా విద్యా వ్యవస్థ బాధ్యతే. విలువల పాఠాలు, కథలు, సమాజ సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, గురుశిష్య సంబంధాలపట్ల గౌరవం ఇవన్నీ విద్యార్థుల్లో నీతిని పెంపొందించగల అంశాలు. మంచి విలువలతో ఉన్న విద్యార్థి భవిష్యత్తులో మంచి పౌరుడిగా మారతాడు. నవ చైతన్యం అభివృద్ధికి కొత్త దారి, భవిష్యత్తు నవ చైతన్యాన్ని కోరుతోంది. కొత్త ఆలోచనలు, కొత్త ప్రయోగాలు, కొత్త పరిష్కారాలే ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించడం అనేది సమగ్ర విద్యలో కీలక అంశం. కేవలం పాఠాలు నేర్పించడంసరిపోదు. ఆ పాఠాలపై సందేహాలు అడగడం, కొత్త ప్రయోగాలు చేయడం, వైఫల్యం భయపడకుండా ముందుకుసాగడం వంటి ధైర్యం విద్యార్థికి ఉండాలి. ల్యాబ్‌లు, ఇన్నోవేషన్ క్లబ్‌లు, సైన్స్ ఫెయిర్‌లు, స్టార్టప్ ఆలోచనలకు ప్రోత్సాహం ఇవన్నీ నవచైతన్యాన్ని పెంపొందించే మార్గాలు. నవ చైతన్యంతో ఉన్న విద్యార్థి ఉద్యోగం కోసం వెతకడు, ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంటాడు. సాంకేతిక రంగం నుంచి వ్యవసాయం వరకు ప్రతిచోటా ఈ సృజనాత్మక ఆలోచనకు అవసరం పెరిగింది. సమగ్ర విద్య అనేది విద్యార్థిని ఒకే కోణంలో కాకుండా పలు కోణాలలో ఎదగనిచ్చే ప్రక్రియ. అందులో విద్యా జ్ఞానం, సృజనాత్మకత, నైతికత, సామాజిక బాధ్యత, శారీరక ఆరోగ్యం, భావోద్వేగ పరిపక్వత అన్నీ సమపాళ్లలో ఉండాలి. పుస్తకాల జ్ఞానంతోపాటు జీవితానికి అవసరమైన విలువలను నేర్పడం, నైపుణ్యాలను పెంపొందించడం, సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే ఆలోచనను పోషించడం ఇవన్నీ సమగ్ర విద్య లక్ష్యాలు. సమగ్ర విద్య ఎందుకు అవసరం అంటే సమాజంలో మార్పులు వేగంగా జరుగుతున్న ఈ యుగంలో సమగ్ర విద్య అనేది చాలా కీలకం. ఎందుకంటే ఇది వ్యక్తిని జ్ఞానం కలిగినవాడిగా, నైపుణ్యం ఉన్నవాడిగా, విలువలు పాటించే పౌరుడిగా, సృజనాత్మక ఆలోచకుడిగా మారుస్తుంది. దేశ అభివృద్ధికి ఇలాంటి పౌరులే అవసరం.

పాఠశాలల నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు సమగ్ర విద్యను అమలు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసంతో నిండిన, బాధ్యత గల, ఆవిష్కరణాత్మక యువత పెరిగి దేశాన్ని ముందుకు నడిపించగలుగుతుంది. విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాకుండా, సమాజాన్ని, దేశాన్ని కూడా మార్చగల మహాశక్తి. నైపుణ్యం, నీతి, నవ చైతన్యం ఈ మూడు అంశాలు ఏ ఒక్కరి జీవితాన్నైనా సార్థకంగా మార్చగలవు. కానీ ఇవన్నీ ఒకే చోట పొందాలంటే సమగ్ర విద్య తప్పనిసరి అవసరం దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో మార్పులు వేగం పుంజుకుంటున్నాయి. నూతన యుగ అవసరాలకు అనుగుణంగా పాఠశాలలనుండి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అభ్యాసం వంటి అంశాలు ప్రముఖ స్థానం సంపాదిస్తున్నాయి. విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం, విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థి వ్యక్తిత్వాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసే సమగ్ర ప్రక్రియ కావాలని సూచిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాల్లో కూడా ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో కొత్త కార్యక్రమాలు, నైపుణ్య ఆధారిత కోర్సులు, సాంకేతిక పరికరాల వినియోగం పెరగడంతో విద్యార్థుల అభ్యాస పద్ధతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, విలువల విద్య వంటి అంశాలను తరగతులలోకి తీసుకువస్తూ పాఠశాలలు విద్యార్థులను భవిష్యత్తు వైపు తీర్చిదిద్దుతున్నాయి. విద్యా నిపుణులు చెబుతున్నదేమిటంటే, నేటి తరం ఉద్యోగాలకే కాదు, జీవితానికి సిద్ధం అవ్వాలి. మొత్తం మీద విద్యా రంగంలో జరుగుతున్న ఈ మార్పులు సమీప భవిష్యత్తులో దేశ యువతకు మరింత బలమైన భవిష్యత్తును అందించనున్నాయి. విద్యార్థులు నైపుణ్యవంతులుగా, విలువలను పాటించే పౌరులుగా, కొత్త ఆలోచనలతో ముందుకు సాగేందుకు ఈ సంస్కరణలు మేలుచేస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాబట్టి నేటి తరానికి సరైన విద్య అంటే కేవలం పుస్తకాలు కాదు, మంచి విలువలు, జీవిత నైపుణ్యాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కరణ, ఆధునిక జ్ఞానం ఇవన్నీ కలగలిపిన బహుముఖ విద్య సమగ్ర విద్యను ప్రతి విద్యా సంస్థలో అమలు చేసినప్పుడే మన దేశం నిజమైన అర్థంలో విజ్ఞానభారతంగా వెలుగొందుతుంది.



# పిత్త దోషాలకు పవర్‌ఫుల్ రెమిడి

వాములో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇది వాస్తవానికి మన వంటింటిలో సర్వసాధారణంగా కనిపించే ఒక మసాలా దినుసు.. వాము, అనేక ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం. దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో జరిగే మార్పులు ఆశ్చర్యకరంగా ఉంటాయి. వాములో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇది వాస్తవానికి మన వంటింటిలో సర్వసాధారణంగా కనిపించే ఒక మసాలా దినుసు.. వాము, అనేక ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం. దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో జరిగే మార్పులు ఆశ్చర్యకరంగా ఉంటాయి. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం.. వాము "వాతపిత నాశకారి". అంటే ఇది శరీరంలోని వాత, పిత్త దోషాలను సమతుల్యం చేస్తుంది. వాతం అంటే గ్యాస్ సమస్యలు, పిత్తం అంటే ఎసిడిటీ.. ఈ రెండు సమస్యలను వాము సమర్థవంతంగా తగ్గించగలదు. ఈ సమస్యలు ఉన్నవారు వాము నీటిని తీసుకోవడం ఉత్తమం.. ఇది.. జీర్ణక్రియను మెరుగుపరచడం, గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే జలుబు, దగ్గు, బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి పెంచడంలో సహాయపడుతుంది. ఇది మెరుగైన జీవక్రియ, గుండె ఆరోగ్యం, డెటాక్సిఫికేషన్‌కు కూడా దోహదపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.శరీరంలో వాతం (గ్యాస్) అధికమైనప్పుడు, అది కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ గ్యాస్ శరీరంలోని బలహీనమైన అవయవాలపై ప్రభావం చూపుతుంది, నొప్పిని కలిగిస్తుంది. ముఖ్యంగా, దెబ్బతిన్న లేదా నొప్పి ఉన్న భాగాలలో గ్యాస్ పేరుకుపోయి నొప్పిని తీవ్రతరం చేస్తుంది. వాము గ్యాస్‌ను తగ్గించడం ద్వారా ఈ రకమైన నొప్పుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఎసిడిటీ (పిత్త దోషం) కూడా అనేక ఆరోగ్య సమస్యలకు మూలం. గొంతులో మంట, కడుపు నొప్పి, అజీర్ణం, నులిపురుగులు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి 80% అనారోగ్యాలు ఎసిడిటీతో ముడిపడి ఉన్నాయని ఆయుర్వేదం చెబుతుంది. వాము ఎసిడిటీని తగ్గించడం ద్వారా ఈ సమస్యలన్నింటినీ నియంత్రించడంలో సహాయపడుతుంది. అసిడిటీ తగ్గినప్పుడు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదం కూడా తగ్గుతుంది. వామును నీటిలో, పాలలో, కొద్దిగా ఉప్పుతో కలిపి, కూరలలో, మజ్జిగలో ? ఇలా అనేక విధాలుగా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అయితే, అత్యంత ప్రభావవంతమైన పద్ధతి రాత్రిపూట వాము నీటిని తయారుచేసి ఉదయాన్నే తాగడం.. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ వాము వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే నిద్రలేవగానే, బ్రష్ చేయకుండానే, ఆ నీటిని తాగి, నానబెట్టిన వాము గింజలను నమిలి మింగాలి. బరువు తగ్గుదల: ఈ పద్ధతిని క్రమం తప్పకుండా పాటిస్తే, అనవసరమైన పొట్ట కొవ్వు (బెల్లీ ఫ్యాట్), బరువు తగ్గుతుంది. వాము ఒక సమర్థవంతమైన కొవ్వు కరిగించే ఏజెంట్‌గా పనిచేస్తుంది.జీర్ణ సమస్యలు: గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలకు వాము దివ్యౌషధం. కడుపు నొప్పికి, రాత్రి నానబెట్టిన వాము నీటిని కొద్దిగా వేడి చేసి, చిటికెడు నల్ల ఉప్పు కలిపి తాగడం ఉపశమనాన్ని ఇస్తుంది.మధుమేహ నియంత్రణ: ఉదయాన్నే వాము నీటిని గోరువెచ్చగా తాగడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుంది.శిశువులకు జీర్ణక్రియ: తల్లిపాలు సరిపోనప్పుడు శిశువులకు ఆవు లేదా గేదెపాలు ఇస్తారు. ఈ పాలను జీర్ణం చేసుకోవడానికి వాము చాలా సహాయపడుతుంది. వామును ఒక సన్నని వస్త్రంలో చుట్టి, పాలలో వేసి మరిగించి, ఆ పాలను వడపోసి పసిపిల్లలకు పల్చగా ఇవ్వడం వల్ల గ్యాస్ సమస్యలు లేకుండా పాలు సులభంగా జీర్ణం అవుతాయి. నులిపురుగులు: వాములోని వగరు, చేదు గుణాలు కడుపులోని నులిపురుగులను, హానికరమైన సూక్ష్మక్రిములను నాశనం చేస్తాయి. కడుపు నొప్పి వచ్చినప్పుడు, వేడి అన్నంలో కొద్దిగా నూనె, రెండు స్పూన్ల వాము కలిపి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడి, కడుపు నొప్పి తగ్గుతుంది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏదైనా సమస్యలుంటే ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం..

# ఉదయాన్నే పెరుగులో దీన్ని కలిపి తింటే ఆ సమస్యలన్నీ చిటికెలో మాయం



నేటి ఉరుకుల పరుగుల జీవితం, మారిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం వల్ల వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు కేవలం శారీరక ఇబ్బందినే కాకుండా రోజంతా నీరసంగా, చిరాకుగా ఉండేలా చేస్తున్నాయి. అయితే వీటన్నింటికీ మన వంటింట్లోనే ఒక అద్భుతమైన పరిష్కారం ఉంది. పెరుగు చేసే మేలు: పెరుగు ఒక సహజ సిద్ధమైన ప్రోబయోటిక్. ఇందులో ఉండే మంచి బ్యాక్టీరియా ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరిచి, ఆహారం త్వరగా అరిగేలా చేస్తుంది. ప్రేగులలో మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచడం ద్వారా మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. కేవలం ఈ మిశ్రమమే కాకుండా రోజుకు 8-10 గ్లాసుల నీరు త్రాగడం, ఫైబర్ అధికంగా ఉండే పండ్లు, ఆకుకూరలు తీసుకోవడం, ప్రతిరోజూ 20-30 నిమిషాల నడక అలవాటు చేసుకోవడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటుంది. బెల్లం - సహజ నిర్విషీకరణి: బెల్లం కేవలం తీపి పదార్థమే కాదు, ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్లను సక్రియం చేసి, జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. పేగులను శుభ్రపరిచి, మలాన్ని మృదువుగా మార్చడం ద్వారా ఉదయం కడుపు సాఫీగా అయ్యేలా చేస్తుంది. ఈ రెండింటిని కలిపి క్రమం తప్పకుండా 5-7 రోజుల పాటు ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని, కడుపులోని వ్యర్థాలను సహజంగా బయటకు పంపుతుంది. కడుపు శుభ్రంగా ఉంటే, ఆ ప్రభావం చర్మంపై కనిపిస్తుంది. మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారుతుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ శరీర రోగనిరోధక శక్తిని పటిష్టం చేస్తాయి. ఎలా తీసుకోవాలి?: ఒక గిన్నె తాజా పెరుగు తీసుకుని, అందులో 1-2 టీస్పూన్ల తురిమిన బెల్లాన్ని కలపాలి. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో లేదా రాత్రి భోజనం తర్వాత తీసుకోవచ్చు. అయితే షుగర్ ఉన్నవారు బెల్లం పరిమాణంపై జాగ్రత్త వహించాలి. రాత్రిపూట పెరుగు తీసుకునేటప్పుడు జలుబు చేయకుండా జాగ్రత్త పడాలి. తీవ్రమైన విరేచనాలు ఉన్నప్పుడు పెరుగు వినియోగాన్ని తగ్గించాలి.


# కొంప ముంచుతున్న వేడి నీటి స్నానం



ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ తప్పకుండా స్నానం చేయాలి. అయితే స్నానం చేసేందుకు కొందరు చల్లటి లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేస్తారు. మరికొందరు శీతాకాలంలోనే కాదు వేసవిలో కూడా వేడి నీటితో స్నానం చేస్తుంటారు. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం విశ్రాంతి పొందుతుంది ప్రతిరోజూ స్నానం చేయడం వల్ల శరీరం పరిశుభ్రంగా ఉంటుంది. ఆరోగ్యంగా ఉండటానికి ఇది చాలా మంచి అలవాటు. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ తప్పకుండా స్నానం చేయాలి. అయితే స్నానం చేసేందుకు కొందరు చల్లటి లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేస్తారు. మరికొందరు శీతాకాలంలోనే కాదు వేసవిలో కూడా వేడి నీటితో స్నానం చేస్తుంటారు. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం విశ్రాంతి పొందుతుంది. కండరాల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. కానీ నిపుణులు.. అధిక వేడి నీటితో స్నానం చేయడం అంత మంచిది కాదని అంటున్నారు. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వేడి నీటి స్నానం చర్మంలోని సహజ తేమ, రక్షిత నూనెలను కోల్పోయేలా చేస్తుంది. ఇది చర్మాన్ని పొడిబారి, దురద, చికాకు వంటి సమస్యలను కలిగిస్తుంది. వేడి నీళ్లు చర్మానికి మాత్రమే కాకుండా జుట్టు, తలకు కూడా హానికరం. ఇది తల నుంచి సహజ నూనెలను తొలగిస్తుంది. ఇది జుట్టు పొడిబారడానికి కారణమవుతుంది. చుండ్రు సమస్యను తీవ్రతరం చేస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను కూడా దెబ్బతీస్తుంది. జుట్టు రాలే సమస్యను పెంచుతుంది. వేడి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలోని రక్త నాళాలు వ్యాకోచిస్తాయి. దీనివల్ల రక్తపోటు అకస్మాత్తుగా పడిపోతుంది. తలతిరుగుతుంది. అలసట వస్తుంది. వేడి నీటి ఆవిరితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటం వల్ల ఇది కళ్ళ సహజ తేమను తగ్గిస్తుంది. దీనివల్ల అవి ఎర్రగా, దురదగా మారుతాయి.ఉష్ణోగ్రత అసమతుల్యతవేడి నీటి అలవాట్లు శరీరం దాని సహజ ఉష్ణోగ్రతను కాపాడుకునే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఇది చల్లని వాతావరణాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఎల్లప్పుడూ స్నానానికి గోరువెచ్చని నీటిని వాడటం మంచిది. ఇది చర్మం పొడిబారకుండా, దాని సహజ నూనెలను నిలుపుకోకుండా చేస్తుంది. ఇది జుట్టుకు ఎటువంటి హాని కలిగించదు.

# మెట్లు ఎక్కితే కలిగే లాభాలు..

ప్రతి ఏటా కొత్త ఏడాది రాగానే మనం వేసుకునే మొదటి తీర్మానం 'ఆరోగ్యంగా ఉండాలి'. కానీ మార్చి నెల వచ్చేసరికి ఆ జిమ్ మెంబర్‌షిప్‌లు, డైట్ చార్టులు అన్నీ అటకెక్కిపోతాయి. ఆఫీసులో 9-10 గంటల పని, ప్రయాణాలు, ఇంటి పనుల మధ్య వ్యాయామం కోసం సమయం కేటాయించడం చాలా మందికి అసాధ్యంగా మారుతోంది. అయితే, ఫిట్‌నెస్ అంటే కేవలం జిమ్‌కు వెళ్లి గంటల తరబడి చెమటలు చిందించడమే కాదు. కేవలం రెండు నిమిషాల వ్యాయామంతో కూడా అద్భుతాలు చేయవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యం కోసం మనం చేసే తీర్మానాలు ఎందుకు విఫలమవుతాయో తెలుసా? మన జీవనశైలిని పరిగణనలోకి తీసుకోకుండా అసాధ్యమైన లక్ష్యాలను పెట్టుకోవడమే అందుకు ప్రధాన కారణం. నిజానికి ఫిట్‌గా ఉండటానికి ఏసీ గదుల్లో గంటల తరబడి వర్కవుట్లు చేయక్కర్లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మరణించే అవకాశం 20-30% ఎక్కువగా ఉంటుంది. కానీ మన చుట్టూనే ఉండి, మనం రోజూ చూసే ఒక చిన్న పని మన ప్రాణాలను కాపాడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎంతో ఖరీదైన జిమ్ పరికరాలు చేయలేని మ్యాజిక్ ను ఆ చిన్న పని చేస్తుంది. అదేంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు. హార్వర్డ్ నివేదిక ప్రకారం, రోజుకు కేవలం రెండు నిమిషాల తీవ్రమైన శారీరక శ్రమ కూడా శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. వారానికి కేవలం 15 నిమిషాల వ్యాయామం మరణాల ముప్పును 18% తగ్గిస్తుంది. అదేవిధంగా వారానికి 19 నిమిషాలు కేటాయిస్తే గుండె జబ్బుల ముప్పు 40% తగ్గుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. "ప్రతి చిన్న శారీరక శ్రమ శరీరానికి లెక్కలోకి వస్తుంది" అని కెనడాలోని మెక్‌మాస్టర్ విశ్వవిద్యాలయ నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం కోసం ప్రత్యేకంగా సమయం లేని వారికి మెట్లెక్కడం ఒక వరమనే చెప్పాలి. రోజుకు రెండు మూడు సార్లు మెట్లు ఎక్కడం వల్ల జీవితంలో ఊహించని మార్పులు వస్తాయి. మెట్లెక్కడం వల్ల శరీరం గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పనిచేయాల్సి ఉంటుంది. దీనివల్ల వేగంగా నడవడం కంటే కూడా మెట్లెక్కడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడి, ఆక్సిజన్ వినియోగం పెరుగుతుంది. గుండె ఆరోగ్యం- మెట్లెక్కడం వల్ల విశ్రాంతి సమయంలో ఉండే గుండె వేగం తగ్గుతుంది, ఇది ఆరోగ్యకరమైన గుండెకు సంకేతం. కండరాల దృఢత్వం- ఇది ప్రధానంగా శరీర కింది భాగంలోని కండరాలను బలోపేతం చేస్తుంది. కింది భాగం బలంగా ఉండటం అనేది దీర్ఘాయువుకు ఒక సూచిక. జ్ఞాపకశక్తి- మెట్లెక్కడం వల్ల మెదడుకు రక్తప్రసరణ పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. బరువు నియంత్రణ- గర్భిణీ స్త్రీలలో రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. జిమ్ మెంబర్‌షిప్ వృథా అయిందని బాధపడటం మానేసి, మన రోజువారీ పనుల్లోనే వ్యాయామాన్ని వెతుక్కోవాలి. డాక్టర్లు వద్దని చెబితే తప్ప, సాధ్యమైనంత వరకు లిఫ్టులు, ఎస్కలేటర్లను పక్కన పెట్టండి. రోజుకు కనీసం రెండు మూడు అంతస్తులు మెట్లు ఎక్కడం అలవాటు చేసుకోండి. ఇది మీ ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా మీ ఆయుష్షును పెంచుతుంది.



# అంగరంగ వైభవంగా.శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం.

## రూ. 32 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు .

**వనపర్తి :** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంతో పాటు, రహదారులు వసతి గృహాలు, రంగసముద్రాన్ని అభివృద్ధి పరిచి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు, రంగసముద్ర నుంచి వచ్చే వరద వలన పంట కాలువలు కోసుకుపోకుండా ఉండేందుకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో నుంచి పల్లకిలో ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారు.అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీరంగాపురం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని.ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని రూ 5 కోట్లతో టూరిజం హబ్బుగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.రూ. 2 కోట్ల రూపాయలతో ఆలయానికి సంబంధించిన ప్రధాన రహదారిని బాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు.1 కోటి 50 లక్షల రూపాయలతో అతిథి గృహాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.రూ. 24 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్ర వెనకాల ఉన్న పంట పొలాలలోని కాలువలను బలోపేతం చేసేందుకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైట్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి





**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం, తహసిల్, కార్యాలయం ఆకస్మిక తనిఖీలు**

**రాజన్న సిరిసిల్ల :** వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయిని పల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యను తెలుసుకున్నారు. పీ హెచ్ సీ పరిధిలో కొత్తగా, ఇప్పటికే మొదలు పెట్టిన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారిని ఆరా తీశారు. వాటి పై అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

**తహసీల్ కార్యాలయంలో పరిశీలన**

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, భూ భారతి రిజిస్ట్రేషన్ గది, కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.కార్యాలయానికి వచ్చే వారికి సేవలు అందించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. ఇక్కడ తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాల్కా సుమన్ విడుదల

**అదిలాబాద్ :** క్యాతనపల్లిలో మంత్రిపై దాడి కేసులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల వేళ చోటు చేసుకున్న ఉద్రిక్త పరిస్థితులు, ఘర్షణలో ఆయన హస్తం ఉందని పోలీసులు అరెస్టు చేశారు. ఇది ఆదిలాబాద్ జిల్లాలో సంచలనంగా మారింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకునే క్రమంలో రాజకీయ పార్టీల మధ్య తలెత్తిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఈ ఘటనలో బాల్క సుమన్ ప్రత్యక్షంగా ప్రమేయం కలిగి ఉన్నారని శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని ఆరోపిస్తూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే గత నెల 18వ తేదీన ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. అప్పటి నుంచి ఆయన ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్నారు. బాల్క సుమన్ అరెస్టు అక్రమమని, కనీస నిబంధనలు పాటించలేదని ఆయన తరుపు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదించారు. ముఖ్యంగా అరెస్టు చేసే సమయంలో సుప్రీంకోర్టు జారీ చేసిన విధి విధానాలను పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. మరోవైపు కేసు తదుపరి విచార కోసం సుమన్‌ను తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు మంచిర్యాల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఇరు పక్షాల వాదనలను విన్న న్యాయస్థానం పోలీసుల కస్టడీ పిటిష్‌ను తోసిపుచ్చింది. సోమవారం నాడు ఈ కేసులో కీలక మలుపు తిరిగింది. జిల్లా సెషన్స్ జడ్జి ఏ వీరయ్య బాల్క సుమన్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. పాతికవేల పూచీకత్తుతో పాటు ఇద్దరు వ్యక్తుల ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించారు. అయితే ఈ బెయిల్‌తో పాటు కోర్టు కొన్ని కఠిన నిబంధనలను విధించింది. ఈ కేసులో ఏ 1, ఏ2 ఏ4, ఏ8 నిందితులుగా ఉన్న వారు ప్రతి ఆదివారం తప్పనిసరిగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో హాజరైన సంతకం చేయాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధర్యంలో రాష్ట్రమంతటా పరిస్థితి దారుణంగా తయారైందని మాజీ ఎమ్మెల్యే బాల్క దుయ్యబట్టారు. క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంత్రి వివేక్, ఆయన కొడుకు ఎంపీ వంశీకృష్ణ 14 మంది కౌన్సిలర్లను కొనే ప్రయత్నం చేశారని అన్నారు. బ్లాంక్ చెక్కులు ఇచ్చి ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోట్లాది రూపాయలు ఆఫర్లు చేసారని.. అయినా తమ వాళ్ళు తలొగ్గలేదన్నారు. దీంతో ఏం చేయాలో అర్థం కాక మంత్రి, ఎంపీ ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్లకు మందు తాగించి వాళ్ళతో తమ మహిళా కౌన్సిలర్ల మీద దౌర్జన్యం చేశారని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు.ఇక అక్కడ గొడవ సందర్భంగా రాళ్లు విసిరినోళ్ళ మీద కేసులు బుక్ కాలేదని... మా 25 మంది మీద కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ కాన్వాయ్ ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగులుగా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. కొడుకు పుట్టిన రోజు టైమ్ లో ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

జైలు వద్ద కోలాహలం

బాల్క సుమన్ విడుదలవుతున్నారన్న సమాచారంతో ఆదిలాబాద్ జిల్లా జైలు వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో మోహించారు. జైలు గేటు నుంచి ఆయన బయటకు రాగానే శ్రేణులు నినాదాలతో హోరెత్తించాయి. విడుదల అనంతరం జైలు ముందే ఆయన కొద్దిసేపు మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా తనను ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి కేసులు పెట్టారని అన్నారు. అనంతం ఆయన అనుచరులతో కలిసి క్యాతనపల్లికి ర్యాలీగా బయల్దేరారు.

**నా కొడుకు పుట్టిన రోజనజైల్లోనే ఉన్నా**

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపల్ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసుకు సంబంధించి సుమన్ తో పాటు మరికొందరు నేతలు కూడా జైలు నుంచి బయటకు వచ్చారు. జైలు నుంచి విడుదలైన అనంతరం సుమన్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఈతకు పోయి మునిగిపోయిన డిగ్రీ విద్యార్థి

**రంగారెడ్డి :** షాద్ నగర్ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువు కుంటున్న డిగ్రీ రెండవ సంవత్సర రాజు అనే విద్యార్థి ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో ఉన్న చెరువులోకి ఈత కొట్టడానికి వెళ్లి మృతి చెందాడు.

మృతుడు రాజు మంగళవారం నాడు హోలీ సందర్భంగా సెలవు ఉండడంతో సుమారు 15 మంది విద్యార్థులతో కలిసి చెరువులోకి ఈత కొట్టడానికి వెళ్లిన రాజు మళ్ళీ తిరిగి బయటకు రాలేదు దీంతో పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు నిర్లక్ష్యం ఎవరిదో కానీ డిగ్రీ చదువుతున్న విద్యార్థి చెరువులో గల్లంతు కావడంతో విద్యార్థి తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. బుధవారం నాడు ఈరోజు రాజు డెడ్ బాడీని వెలికి తీసారు. వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ కుమారుడి ప్రాణం పోయిందని రాజు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేపట్టడంతో ఘటన స్థలానికి చేరుకున్న మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ వివరాలు తెలుసుకొని కుటుంబానికి 7 లక్షల రూపాయలు ఎగ్జిగ్రేషియో చెల్లిస్తున్నట్లు కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం,ఇందిరమ్మ ఇల్లు కలిపిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటన స్థలంలో షాద్ నగర్ ఆర్డీఓ ఆర్ఎన్. సరిత తో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ పట్టణ సిఐ విజయ్ కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు .

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**కేజీబీవీ విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ :** వికారాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ దీపక్ తివారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను మెనును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తేలుకున్నారు.మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని, హాజరు రిజిస్టర్ల ను తనికీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో లేదా రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు.ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి ఆన్సర్స్ తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణ త సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. అనంతరం ఎన్నెపల్లిలోని రెండు అంగన్వాడీ సెంటర్లు సందర్శించారు. ఈ కార్యక్రమం లో కె జిబివి ప్రిన్సిపాల్ స్వరూప, ఎం ఇ ఓ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి మంత్రి-పొన్నం ప్రభాకర్ కౌంటర్

**హైదరాబాద్ :** రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని ఆశించడం ఒక రాజకీయ పార్టీ గా మా హక్కు. ప్రజాస్వామ్యంలో నాయకత్వం ఎవరికి దక్కాలో నిర్ణయించేది బండి సంజయ్ కాదు, మరో వ్యక్తి కాదు, ప్రజలే న్యాయ నిర్ణేతలు.. ప్రజాస్వామ్యంలో పదవులు శాశ్వతం కావు. అవి ప్రజల విశ్వాసంపై ఆధారపడి ఉంటాయి. ఈ దేశానికి పట్టిన గ్రహణం ఎవరో ప్రజలకు తెలుసు. గత 12 ఏళ్లుగా ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి తమాషా చూస్తున్నారు. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మీరా మాట్లాడేది?మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన వ్యవస్థలు అస్తవ్యస్థంగా మారింది ప్రభుత్వ రంగ సంస్థలు తెగనమ్ముతున్నారు.ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి పేదలను ఆదుకునే ప్రయత్నం చేయలేదు,విద్వేషాన్ని రెచ్చగొట్టి మైనార్టీ లను అణగారిన వర్గాలను బూచిగా చూపి మీరు అధికారాన్ని చెలాయిస్తున్నారు నిత్యం మతవిద్వేశాలు రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారు.కేంద్ర దర్యాప్తు సంస్థలను ఈడి సీబీఐ కేసులతో విపక్ష ప్రభుత్వాలను కూలుస్తు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న రాజకీయం మీదిదేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశ ప్రజలకు ఐక్యతను చాటి మీ ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేస్తున్న రాహుల్ గాంధీ గారిని విమర్శించడం ఆకాశం మీద ఉమ్మిస్తే మీ ముఖం మీదే పడుతుంది ఆ వాస్తవాన్ని బండి సంజయ్ తెలుసుకోవాలి.రెండు సార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయి తెలంగాణ కు ప్రత్యేక నిధులు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్ మీ వ్యవహారశైలి మార్చుకోవాలి.

## షార్ట్ వీడియో పోటీల విజేతలకు వండర్లా ఉచిత కూపన్ల పంపిణీ

**సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా వేదికగా నిర్వహించిన మొదటి విడత ఆన్‌లైన్ షార్ట్ వీడియోల పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ చేతుల మీదుగా బహుమతులు అందజేసిన విషయం తెలిసిందే.. విజేతలకు 1వ, 2వ మరియు 3వ బహుమతులతో పాటు, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. సిద్దిపేట పోలీసులు రూపొందించిన ఈ వినూత్న కార్యక్రమానికి ఆకర్షితులైన ప్రముఖ వినోద సంస్థ వండర్లా, విజేతలకు ఉచిత ప్రవేశ కూపన్లను స్పాన్సర్ చేసింది. సీపీ సమక్షంలో ఈ కూపన్లను విజేతలకు పంపిణీ చేయడం జరిగింది.షార్ట్ వీడియో కాంటెస్ట్ 2.0 ప్రారంభం:మొదటి విడతకు వచ్చిన అనూహ్య స్పందనతో, ఇప్పుడు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షార్ట్ వీడియో కాంటెస్ట్ 2.0 ను ప్రారంభించడం జరిగింది. సమాజంలో చైతన్యం నింపేందుకు యువత, కంటెంట్ క్రియేటర్లు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ పోటీలో పాల్గొనాలని సీపీ పిలుపునిచ్చారు.పోటీ అంశాలు: సైబర్ నేరాలపై అవగాహన,మహిళల భద్రత మరియు వేధింపుల నిరోధం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన, ఈవ్ టీజింగ్ నిరోధం మాదక ద్రవ్యాల నిర్మూలన,సామాజిక బాధ్యతతో కూడిన వీడియోలను రూపొందించి, సోషల్ మీడియాలో మా అధికారిక ఖాతాలను ట్యాగ్ చేయండి. ప్రతిభావంతులకు ఆకర్షణీయమైన బహుమతులు అందించబడతాయి.

## ముస్లిం సోదరులకు బిర్యానీ పొట్లాలు ఇచ్చిన 28 వ వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి.

**వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వెంగళరావు కాలనీలో రంజాన్ మాసం సందర్భంగా వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి ముస్లిం సోదరులకు బిర్యాని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు అక్తర్ , మాజీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు కమర్మియా అనీష్ , బాబా ఆర్టిఏ మెంబర్ జహంగీర్ , ఆసిఫ్ వసీం , ఇర్ఫాన్ యూత్ వార్డు అధ్యక్షుడు నిరంజన్ కార్తీక్ మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం!

**హైదరాబాద్ :** మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా,ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్,ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా..దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి, బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# బిజినెస్

## అలీబాబా క్వెన్ ఎఐ విభాగం అధిపతి రాజీనామా




చైనా టెక్ దిగ్గజం అలీబాబా గ్రూప్ కు చెందిన క్వెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం అధిపతి లిన్ జున్యాంగ్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. "బై నా ప్రియమైన క్వెన్," అని ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో సంక్షిప్తంగా పోస్టు చేశారు. అయితే ఆయన కారణాలను వెల్లడించలేదు. ఈ ఏడాది క్వెన్ విభాగాన్ని వీడిన మూడవ సీనియర్ అధికారి లిన్. క్వెన్ పోస్ట్-ట్రైనింగ్ విభాగానికి నాయకత్వం వహించిన యు బోవెన్ కూడా రాజీనామా చేసినట్లు చైనీస్ మీడియా సంస్థ లేట్‌పోస్ట్ తెలిపింది.జనవరిలో కోడింగ్ పరిశోధన శాస్త్రవేత్త హుయ్ బిన్యువాన్ నిష్క్రమించారు. నిష్క్రమణలపై స్పందించేందుకు అలీబాబా అధికారులు స్పందించలేదు. ఇదే సమయంలో హాంకాంగ్ మార్కెట్‌లో అలీబాబా షేర్లు 2.8% తగ్గి ముగిశాయి. మధ్యాహ్న ట్రేడింగ్‌లో 4% వరకు పతనమయ్యాయి. ఇటీవల క్వెన్ నవీకరించిన ఉత్పత్తులను విడుదల చేసిన రెండు రోజులకే ఈ రాజీనామా చోటుచేసుకుంది. క్వెన్ మొబైల్ యాప్ నెలవారీ క్రియాశీల వినియోగదారులు జనవరిలో 31.05 మిలియన్ల నుంచి ఫిబ్రవరిలో 203 మిలియన్లకు పెరిగినట్లు ఎఐసిపిబి వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఓపెన్ ఎఐ యొక్క 'చాట్ బాట్' మరియు బైట్ డాన్స్ డౌబావో యాప్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానంలో ఉంది. 2023 నుంచి అలీబాబా 400కు పైగా ఓపెన్ సోర్స్ 'క్వెన్' మోడళ్లను విడుదల చేసింది. ఈ మోడళ్లు ఇప్పటివరకు ఒక బిలియన్ సార్లు డౌన్‌లోడ్ చేయబడ్డాయని సంస్థ పేర్కొంది.

## చాట్‌జిపిటికి పెంటాగన్‌తో ఒప్పందం దెబ్బ




అమెరికా రక్షణ శాఖ (పెంటాగన్)తో ఓపెన్ ఎఐ కుదుర్చుకున్న వివాదాస్పద ఒప్పందంపై యూజర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్ తమ ఎఐ సాంకేతికతను సామూహిక నిఘాకు లేదా అటానమస్ ఆయుధాలకు ఉపయోగించకూడదని నిబంధన విధించడంతో పెంటాగన్ ఆ సంస్థను పక్కన పెట్టింది. ఆ వెంటనే చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ రంగంలోకి దిగి ఈ ఒప్పందాన్ని సొంతం చేసుకోవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని ఫలితంగా అమెరికాలో చాట్‌జిపిటి యాప్ తొలగింపులు (అన్‌ఇన్‌స్టాల్) ఒక్కసారిగా 295 శాతం పెరగగా, వన్‌స్టార్ రేటింగ్‌లు 775 శాతం పెరిగాయి. ఎఐ సాంకేతికతను అమెరికన్లపై నిఘా పెట్టడానికి, యుద్ధాల్లో ఉపయోగించడానికి ఓపెన్ ఎఐ అంగీకరించడంతో నిరసన వ్యక్తం అవుతోంది. రక్షణ ఒప్పందాలకు దూరంగా ఉంటామని ప్రకటించిన ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్‌కి చెందిన క్లాడ్ యాప్ డౌన్‌లోడ్లు 88 శాతం పెరిగి, అమెరికా యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకుంది.ఈ వివాదంపై ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ స్పందిస్తూ.. పెంటాగన్ ఒప్పందం జరిగిన తీరు అస్తవ్యస్తంగా ఉందని అంగీకరించారు. ఆంత్రోపిక్‌తో పెంటాగన్‌కు విభేదాలు వచ్చిన వెంటనే ఈ ఒప్పందం చేసుకోవడం వల్ల యూజర్లకు తప్పుడు సంకేతాలు వెళ్లాయన్నారు. తమ ఎఐ సాంకేతికతను అమెరికన్లపై

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రం స్పష్టత




పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. భారత్ లో చమురు నిల్వలపై ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ యుద్ధం సుమారు నెలరోజులపాటు కొనసాగవచ్చని చెప్పడంతో.. చమురు నిల్వలపై ఆందోళన మరింత పెరిగింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలు అయిపోతే ధరలు గణనీయంగా పెరుగుతాయన్న ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ.. ధరల పెంపుపై కేంద్రప్రభుత్వ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి. చమురు, గ్యాస్ నిల్వలపై కీలక ప్రకటన చేశాయి. పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే పెంచే ఆలోచన లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో చమురు నిల్వలు 45 రోజులకు సరిపడా ఉన్నాయని, చమురు దిగుమతి కోసం ప్రత్యామ్నాయాలు చూస్తున్నామని కేంద్రవర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ఎల్ఎన్ జీ, ఎల్ పీజీ దిగుమతుల కోసం ప్రత్యామ్నాయాలు చూస్తున్నట్లు వెల్లడించాయి. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న యుద్ధం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి మూతపడిన విషయం తెలిసిందే. దీంతో వేలాది చమురు షిప్పులు సముద్రంలోనే నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో వేలాది చమురు నౌకలు ట్రాఫిక్ జామ్ లో చిక్కుకున్నాయి. ఇవన్నీ ఎగుమతి కావాలంటే యుద్ధం ఆగాలి. అందుకు కనీసం 40 రోజులు సమయం పడుతుందని అంచనా. అక్కడి నుంచి చమురు రాకపోతే మనదగ్గరి నిల్వలు అయిపోతే ధరలు పెరుగుతాయన్న ఆందోళనతో వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కడుతున్నారు. మిడిల్ ఈస్ట్ కంట్రీస్ లో నెలకొన్ని ఉద్రిక్తతల నేపథ్యంలో మనవద్ద పెట్రోల్ ధరలు పెరుగుతాయన్న వార్తల నేపథ్యంలో వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కట్టారు. హైదరాబాద్ లో వాహనదారులు వాహనాల్లోనే కాక.. బాటిల్స్ లోనూ పెట్రోల్ ఫిల్ చేయించుకుంటున్న దృశ్యాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## ఫిబ్రవరిలో రూ.1.83 లక్షల కోట్లకు చేరిన స్థూల జీఎస్‌టీ వసూళ్లు




జీఎస్‌టీ వసూళ్లు ఫిబ్రవరి నెలలో భారీగా నమోదయ్యాయి. 2026 ఫిబ్రవరి నెలకు గాను రూ.1.83 లక్షల కోట్ల స్థూల జీఎస్‌టీ వసూలైనట్లు కేంద్రం ఆదివారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు నెలతో పోలిస్తే ఇది 8.1 శాతం అధికం కావడం విశేషం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఫిబ్రవరి 28 నాటికి మొత్తం స్థూల జీఎస్‌టీ ఆదాయం రూ.20.27 లక్షల కోట్లకు చేరింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఇది 8.3 శాతం వృద్ధిని సూచిస్తోంది. ఇక ఫిబ్రవరిలో రూ.22,595 కోట్ల రీఫండ్లు చెల్లించారు. రీఫండ్లు సర్దుబాటు చేసిన తర్వాత నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.61 లక్షల కోట్లుగా నమోదైంది.దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.3 శాతం వృద్ధితో రూ.1.36 లక్షల కోట్లుగా ఉండగా.. దిగుమతుల ద్వారా వచ్చిన రాబడిలో మాత్రం 17.2 శాతం భారీ వృద్ధి కనిపించింది. దిగుమతుల ద్వారా రూ.47,837 కోట్లు సమకూరాయి. అయితే, సెస్ వసూళ్లు మాత్రం ఆందోళనకరంగా తగ్గాయి. గతేడాది ఫిబ్రవరిలో రూ.13,481 కోట్లుగా ఉన్న నికర సెస్.ఈసారి రూ.5,063 కోట్లకు పడిపోయింది.రాష్ట్రాల వారీగా చూస్తే మిశ్రమ ఫలితాలు కనిపించాయి. పారిశ్రామిక రాష్ట్రాల్లో వృద్ధి నమోదు కాగా, వనరుల ఆధారిత రాష్ట్రాల్లో వసూళ్లు తగ్గాయి. మహారాష్ట్ర రూ.10,286 కోట్ల వసూళ్లతో దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా.. కర్ణాటక, గుజరాత్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాల్లో సానుకూల వృద్ధి నమోదు కాగా.. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ఆదాయం తగ్గింది.జీఎస్‌టీ 2.0 తర్వాత వసూళ్లు స్థిరంగా పెరుగుతున్నాయని, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ బలంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దిగుమతుల రాబడి పెరగడం అంతర్జాతీయ వాణిజ్య కార్యకలాపాల జోరును సూచిస్తోందని పేర్కొన్నారు.

# స్పోర్ట్స్

### అలెన్ బౌండరీల సునామీలో కొట్టుకుపోయిన దక్షిణాఫ్రికా..

## చరిత్రాత్మక విజయంతో ఫైనల్లో న్యూజిలాండ్!




లీగ్ ఆసాంతం అదరగొట్టి.. ఆఖర్లో తడబడిన దక్షిణాఫ్రికా భారీ మూల్యం చెల్లించుకుంది. సూపర్ 8లో భారత్, వెస్టిండీస్, జింబాబ్వేపై భారీ తేడాతో గెలిచిన.. సఫారీలను న్యూజిలాండ్ చిత్తు చిత్తుగా ఓడించింది. ఓపెనర్ ఫిన్ అలెన్(100 నాటౌట్) బౌండరీల సునామీలో ప్రొటీస్ జట్టు కొట్టుకుపోయింది. 170 పరుగుల లక్ష్య ఛేదనలో అలెన్ చిరస్మరణీయ సెంచరీతో చెలరేగగా.. పొట్టి ప్రపంచకప్‌లో తొలిసారి దక్షిణాఫ్రికాపై విజయంతో చరిత్ర లిఖించింది కివీస్. విన్నింగ్ షాట్‌తో అలెన్ శతకం పూర్తి చేసుకోగా 9 వికెట్ల విజయంతో దర్జాగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది బ్లాక్‌క్యాప్స్. టీ 20 ప్రపంచకప్‌ను ముద్దాడాలనుకున్న దక్షిణాఫ్రికా కల చెదిరింది. లీగ్ దశ నుంచి అజేయంగా సెమీస్‌లో అడుగుపెట్టిన సఫారీ జట్టును అనామక జట్టులా ఓడించింది న్యూజిలాండ్. పొట్టి కప్‌లో గతంలో ఐదుకు ఐదుసార్లు ఓడిన కివీస్.. సంచలన ఆటతో ప్రొటీస్ జట్టుకు నాకౌట్ పంచ్ ఇచ్చింది. ఈడెన్ గార్డెన్స్‌లో సంజూ శాంసన్ అజేయ అర్ధశతకం(97 నాటౌట్)తో భారత్‌ను గెలిపించిన చోట.. ఫిన్ అలెన్(100 నాటౌట్) విధ్వంసక సెంచరీతో బ్లాక్ క్యాప్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. సూపర్ 8లో ఇంగ్లండ్ చేతిలో ఓడిన కివీస్.. అనూహ్యంగా పుంజుకొని టైటిల్ పోరుకు దూసుకెళ్లడం విశేషం.

**పవర్ ప్లేలో కరిగిన లక్ష్యం**

ఈడెన్ గార్డెన్స్‌లో భారీ ఛేదనలో న్యూజిలాండ్‌కు ఓపెనర్లు ఫిన్ అలెన్(100 నాటౌట్), టిమ్ సీఫర్ట్(41 నాటౌట్)లు బెరుకు లేకుండా ఆడారు. తొలి ఓవర్లోనే సీఫర్ట్ రెండు ఫోర్లతో తన ఉద్దేశాన్ని చాటాడు. కానీ.. రబడ బౌలింగ్‌లో బంతిని గాల్లోకి లేపిన అతడికి క్వింటన్ డికాక్ లైఫ్ ఇచ్చాడు. బ్రెవిస్‌ను కాదని క్యాచ్ అందుకునేందుకు పరుగెత్తిన డికాక్.. చివరకు అడుగు దూరంలో ఆగిపోయాడు. అంతే.. అక్కడి నుంచి ప్రత్యర్థి బౌలర్లకు.. ఫీల్డర్లకు ఏ మాత్రం అవకాశమివ్వలేదీ జోడీ. మూడో ఓవర్ నుంచి కివీస్ ఓపెనర్ల విధ్వంసం తారా స్థాయికి చేరింది.

యాన్సెన్‌కు గుబులు పుట్టిస్తూ ఇద్దరూ .. మూడో మూడో 18 రన్స్ పిండుకున్నారు. కార్బిన్ బాష్ వేసిన పవర్ ప్లే చివరి ఓవర్లో అలెన్ బౌండరీల మోతమోగించాడు. తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన అలెన్.. ఆ తర్వాతి నాలుగు బంతుల్ని బౌండరీలకు తరలించి స్కోర్ 80 దాటించాడు. అంతే.. చూస్తుండగానే సగానికి పైగా లక్ష్యం కరిగిపోయింది. అర్ధ శతకాలతో తొలి వికెట్‌కు 117 పరుగులు రాబట్టిన ఈ ద్వయాన్ని విడదీసిన రబడ సఫారీలను ఊపిరి తీసుకోనిచ్చాడు. కానీ, రచిన్ రవీంద్ర() జతగా అలెన్ అదే దూకుడు కొనసాగించాడ. యాన్సెన్‌ను టార్గెట్ చేసిన అతడు.. 13వ ఓవర్లో 4, 4, 6, 6, 4తో జోరుతో మ్యాచ్‌ను ముగించాడు.

**యాన్సెన్ సిక్సర్ల హోరు..**

అజేయంగా సెమీస్‌కు దూసుకొచ్చిన దక్షిణాఫ్రికా సెమీఫైనల్లో తడబడినా.. మార్కో యాన్సెన్(55 నాటౌట్) మెరుపులతో భారీ స్కోర్ చేసింది. కొలే మెక్‌కాన్చీ(2-9) విజృంభణతో టాపార్డర్.. మిడిలార్డర్ కుప్పకూలిన చోట.. ఈ బక్కపలచని ఆల్‌రౌండర్ దంచేశాడు. డెవాల్డ్ బ్రెవిస్(34) ఔటయ్యాక ట్రిస్టన్ స్టబ్స్(29) జతగా అటాకింగ్ గేమ్‌తో న్యూజిలాండ్ బౌలర్ల లయను దెబ్బతీసి హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పాడు. సఫారీలను పోటీలోకి తీసుకొచ్చిన యాన్సెన్.. ఆఖరి ఓవర్లో మరింత చెలరేగాలనుకున్నా మ్యాట్ హెన్రీ(2-34) ఆ అవకాశమివ్వలేదు. అతడు వరుసగా రెండు వికెట్లు తీయడంతో ప్రొటీస్ జట్టు 169 పరుగులకే పరిమితమైంది.

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సంజూ దూకుడు.. ఒక్కసారిగా 25 స్థానాలు ఎగబాకాడు..!





ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్స్ చాలు.. క్రికెటర్ల జీవితమే మారిపోతుంది. జట్టును గెలిపించే చిరస్మరణీయ ఆటతో చరిత్రకెక్కిన ఆటగాళ్లు చాలామందే. ఇప్పుడు వారి జాబితాలో సంజూ శాంసన్(ఝఅయబ ఝఎంశీఅ) కూడా చేరిపోయాడు. టీ20 ప్రపంచకప్‌లో క్వార్టర్ ఫైనల్‌లాంటి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై శివాలెత్తిపోయిన శాంసన్ భారత జట్టుకు సెమీఫైనల్ బెర్తును కట్టబెట్టాడు. టీమిండియాను సెమీస్ చేర్చిన ఈ డాషింగ్ వ్యక్తిగతంగానూ మైలురాయి సాధించాడు. మొన్నటివరకూ ఎక్కడో 60ల్లో ఉన్న అతడు.. ఏకంగా 25 స్థానాలు ఎగబాకాడు. ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌పై చిరస్మరణీయ అర్ధ శతంతో భారత్‌ను గెలిపించిన సంజూ శాంసన్ ఐసీసీ టీ20 బ్యాటర్ల ర్యాంకిగ్స్‌లో ముందంజ వేశాడు. ఏకంగా.. 25 స్థానాలు మెరుగుపరచుకొని ప్రస్తుతం 40వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. విండీస్‌పై 97 నాటౌట్.. ఆ ఒక్క ఇన్నింగ్స్ అతడిని టాప్-40లోకి తీసుకొచ్చింది.

అయితే.. నంబర్ 1 బ్యాటర్‌గా వరల్డ్‌కప్‌లో చెలరేగి ఆడాల్సిన అభిషేక్ శర్మ ఫామ్ లేమితో పెద్ద ముప్పును ఎదుర్కొంటున్నాడు. పాకిస్థాన్ ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్ అభికి ర్యాంక్‌కు పోటీగా మారాడు. పొట్టి కప్‌లో రెండు శతకాలతో పాక్ విజయాల్లో భాగమైన ఈ ఓపెనర్.. 848 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అభిషేక్‌కు అతడికి 26 పాయింట్లే తేడా. ఇంగ్లండ్ హిట్టర్ ఫిల్ సాల్ట్ మూడో ర్యాంకులో ఉన్నాడు.

## భారత్ ఫైనల్ గురి

**నేడు ఇంగ్లండ్‌తో సెమీఫైనల్ మ్యాచ్**



గత టి20 ప్రపంచ కప్‌లో భారత్ విజేతగా నిలిచిన సందర్భంలో సెమీఫైనల్లో ఇంగ్లండ్‌ను ఓడించే ముందంజ వేసింది. అంతకుముందు 2022 సెమీఫైనల్లో భారత్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్ ఆపై టైటిల్‌నూ సొంతం చేసుకుంది. ఇప్పుడు మరోసారి టైటిల్ పోరుకు ముందు ఈ రెండు జట్లు వరుసగా మూడోసారి సెమీస్ సమరంలోనే ముఖాముఖికి సిద్ధమయ్యాయి. తాజా టోర్నీలో ప్రదర్శనను బట్టి చూస్తే రెండు జట్లూ కూడా 'లోపాలు లేని అత్యుత్తమ ఆటతీరు'ను కనబర్చలేకపోయాయి. ఇంగ్లండ్ ప్రస్థానం తడబడుతూనే సాగగా... భారత్ కూడా తమపై ఉన్న భారీ అంచనాలకు అనుగుణంగా ప్రత్యర్థులపై సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించలేకపోయింది. అయితే ఇక్కడి వరకు ఎలా వచ్చామన్నది ముఖ్యం కాదు మిగిలిన రెండు మ్యాచ్‌లు ఎలా గెలవడం అనేదే ముఖ్యం. ఈ నేపథ్యంలో భారత్ సొంతగడ్డపై సత్తా చాటుతుందా లేక ఇంగ్లండ్ అనూహ్య ఫలితాన్ని సాధిస్తుందా అనేది ఆసక్తికరం. టి20 వరల్డ్ కప్ డిఫెండింగ్ చాంపియన్ భారత్ వరుసగా రెండోసారి ట్రోఫీ గెలుచుకొని కొత్త చరిత్ర సృష్టించే క్రమంలో అసలైన నాకౌట్ సమరానికి సిద్ధమైంది. నేడు వాంఖెడే మైదానంలో జరిగే రెండో సెమీఫైనల్లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడుతుంది. టోర్నీలో ఇప్పటి వరకు ఆడిన ప్రత్యర్థులతో పోలిస్తే ఇంగ్లండ్ మరీ బలంగా ఏమీ లేదు. అయితే నాకౌట్ మ్యాచ్ ఒత్తిడిని అధిగమించి టీమిండియా ప్రదర్శన ఇవ్వాల్సి ఉంది. మరోవైపు కెప్టెన్ హ్యారీ బ్రూక్ స్ఫూర్తిదాయక సారథ్యంలో ఇంగ్లండ్ ఒక్కో అడుగు వేస్తూ సెమీస్‌కు చేరింది. టి20 వరల్డ్ కప్‌ను రెండేసిసార్లు గెలుచుకున్న ఈ రెండు జట్లు మూడో టైటిల్ వేటలో మరో అడుగు ముందుకు వేసేందుకు నేటి పోరులో ఎలా చెలరేగుతాయో చూడాలి. పిచ్, వేదికతో సంబంధం లేకుండా భారత జట్టు అన్ని రకాలుగా ఈ మ్యాచ్ కోసం సిద్ధంగా ఉంది. కొత్తగా వ్యూహాల గురించి ఆలోచించాల్సిన అవసరం లేకుండా బెస్ట్--11తో తుది జట్టు ఎంపిక కూడా ఖాయమైనట్లే. సరిగ్గా ఏడాది క్రితం ఇదే మైదానంలో ఇంగ్లండ్‌పైనే అభిషేక్ శర్మ విధ్వంసకర ఆటతో తన రాకను ఘనంగా ప్రదర్శించాడు. నాటి మ్యాచ్‌లో 54 బంతుల్లోనే 7 ఫోర్లు, 13 సిక్స్‌లతో అతను ఏకంగా 135 పరుగులు సాధించాడు. ఇప్పుడు అలాంటి ప్రదర్శనను పునరావృతం చేయాలని అభిషేక్ భావిస్తున్నాడు. విండీస్‌పై గత మ్యాచ్‌లో తడబడినా ఈసారి చెలరేగితే తిరుగుండదు. మరో ఓపెనర్ సంజు సామ్సన్ ఒక్క ఇన్నింగ్స్‌తో తన విలువేంటో చూపించాడు. అదే జోరు కొనసాగించాలని అతను పట్టుదలగా ఉన్నాడు. ఆపై ఇషాన్, సూర్య, తిలక్‌లతో జట్టు బ్యాటింగ్ పటిష్టంగా ఉంది. ఈ ఐదుగురిలో ఏ ఇద్దరు చెలరేగినా జట్టు భారీ స్కోరు చేయడం ఖాయం. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలు చివర్లో వేగంగా అందించే పరుగులు దీనికి అదనం. ఎనిమిదో స్థానంలో అక్షర్ పటేల్‌లాంటి ఆటగాడు ఉండటం టీమిండియా బలం. పేసర్లు బుమ్రా, అర్ష్ దీప్ ఎప్పటిలాగే ఆరంభంలో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయగలిగితే మన జట్టు పని మరింత సులువవుతుంది. అక్షర్‌తో పాటు వైవిధ్యమైన బౌలింగ్ ఉన్న వరుణ్ చక్రవర్తిని ఎదుర్కోవడం ఇంగ్లండ్‌కు కత్తి మీద సామే. ఇంగ్లండ్‌పై



# రామ్ చరణ్ పెద్ది మూవీ.. 24 గంటల్లోనే రికార్డ్

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన చికిరి చికిరి సాంగ్ ఆడియన్స్‌ను ఓ ఊపు ఊపేసింది. వ్యూస్ పరంగా రికార్డ్ స్థాయిలో దూసుకెళ్లింది. తాజాగా రిలీజైన రైరై రారా అంటూ సాగే సాంగ్ సైతం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాట రిలీజైన కొన్ని గంటల్లోనే అత్యధిక వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఈ సాంగ్ విడుదలైన 24 గంటల్లోనే 31 మిలియన్ల వ్యూస్, 5లక్షల 30వేల లైక్స్‌ను సొంతం చేసుకుంది. కాగా.. ఈ పాటకు అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా.. ఏఆర్ రెహమాన్ పాడారు. ఈ మోటివేషనల్ సాంగ్‌ను రెహమాన్ కంపోజ్ చేశారు. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామా ఏప్రిల్ 30న థియేటర్లలో సందడి చేయనుంది.



# మనుషుల కంటే అడవే నయం

సినిమా షూటింగ్‌లు, గ్లామర్ మెరుపులు, వందల మంది మనుషుల మధ్య బిజీగా గడిపే నటి మాళవిక మోహనన్‌లో ఒక అద్భుతమైన వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రాఫర్ దాగి ఉన్నారు.తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె జంతువుల పట్ల తనకున్న ప్రేమను పంచుకున్నారు. జపాన్‌కు చెందిన 'పంచ్' అనే బేబీ కోతిని దాని తల్లి వదిలేసిన ఉదంతం తనను ఎంతగానో కదిలించిందని ఆమె పేర్కొన్నారు. వన్యప్రాణుల ఫోటోగ్రఫీ అంటే కేవలం కెమెరా పట్టుకుని వెళ్లడం కాదు, అది ఒక తపస్సు అని మాళవిక అన్నారు. "అడవిలోకి వెళ్లినప్పుడు మనం అక్కడ అతిథులం మాత్రమే, ఆక్రమణదారులం కాదు. జంతువుల దగ్గరకు వెళ్లేటప్పుడు మనకు ఏదో హక్కు ఉన్నట్లు ప్రవర్తించకూడదు. వాటిని గౌరవించాలి. అడవి మనకు నేర్పే అతిపెద్ద పాఠం ఓపిక . ఒక్కోసారి 12 గంటలు వేచి చూసినా ఏ జంతువు కనిపించకపోవచ్చు,

# వ్యూస్ కోసం ఎంతకైనా తెగిస్తారా?

గతేడాది విడుదలైన రణవీర్ సింగ్ సినిమా 'ధురంధర్'లో అయేషా ఖాన్, క్రిస్టల్ డిసౌజా కలిసి ఒక హిట్ సాంగ్‌లో మెరిశారు. కరాచీ వెడ్డింగ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ పాట షూటింగ్ సమయంలో తనకు పీరియడ్స్ ఉన్నాయని, ఆ నొప్పిని భరిస్తూనే చాలా కష్టపడి డ్యాన్స్ చేశానని అయేషా గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే, ఆమె చేసిన ఈ వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో మీమ్స్ చేస్తూ ఎగతాళి చేశారు. తాజాగా, ఈ విషయంపై అయేషా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. "ప్రస్తుత రోజుల్లో ప్రతి విషయాన్ని జోక్ చేయడం, డార్క్ హ్యూమర్ పేరిట నవ్వుకోవడం ఒక ఫ్యాషన్ అయిపోయింది. అన్నిటికీ నవ్వడం మంచిది కాదు. పీరియడ్స్ అనేది ప్రతి నెల మహిళలకు వచ్చే సహజమైన ప్రక్రియ. ఆ సమయంలో కూడా మేము ఎన్నో పనులు చేస్తుంటాం. నాకు అది పెద్ద విషయంగా అనిపించలేదు కాబట్టే ఇంటర్వ్యూలో మామూలుగా చెప్పాను. కానీ వారం రోజుల తర్వాత చూస్తే నా కామెంట్ ఒక నేషనల్ జోక్ అయిపోయింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ జోకులన్నీ మగవాళ్లే వేసి ఉంటారని ఆమె అభిప్రాయపడ్డారు. "మనం మన కొడుకులకు, అన్నదమ్ములకు ఈ విషయాల గురించి అవగాహన కల్పించాలి. 'ఆదిత్య ధర్ పీక్ డీటెయిలింగ్ ఇచ్చారు' అంటూ నా పీరియడ్స్ మీద జోకులు వేయడం చాలా దారుణం. కానీ నేను సిగ్గుపడటం లేదు. పీరియడ్స్ టైమ్‌లో అంత కష్టపడి డ్యాన్స్ చేసినందుకు నేను గర్వపడుతున్నాను.






# క్రేజీ కళ్యాణం: 'సూపర్ మ్యాన్' బాలరాజుగా తరుణ్ భాస్కర్ సందడి!

ఒకవైపు మెగాఫోన్ పట్టి సినిమాలు తెరకెక్కిస్తునే మరోవైపు వరుస సినిమాలు చేసుకుంటుపోతున్నాడు టాలీవుడ్ యువ దర్శకుడు తరుణ్ భాస్కర్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'క్రేజీ కళ్యాణం' హోలీ పండుగను పురస్కరించుకుని ఈ చిత్రం నుంచి చిత్ర బృందం ప్రేక్షకులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుండి టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేస్తూ, ఆయన పోషిస్తున్న 'బాలరాజు' పాత్రను పరిచయం చేశారు. ఈ పోస్టర్‌లో తరుణ్ భాస్కర్ 'సూపర్ మ్యాన్' గెటప్‌లో కనిపిస్తూ సందడి చేస్తుండగా, సినిమాలో ఆయన క్యారెక్టర్ ఎంత ఫన్నీగా మరియు ఎనర్జిటిక్‌గా ఉండబోతుందో క్లియర్ హింట్ ఇచ్చారు. తెలంగాణ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో తరుణ్ భాస్కర్ మార్క్ కామెడీ మరియు డైలాగ్ డెలివరీ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. యారో సినిమాస్ పతాకంపై బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు నరేష్ వీకే, అఖిల్ రాజ్ ఉద్దెమారి, చైతన్య రావు ఇతర ముఖ్య పాత్రల్లో మెరుస్తున్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ దూపాటి కెమెరా బాధ్యతలు, శ్రవణ్ కటికనేని ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెళ్లి చుట్టూ తిరిగే ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. తరుణ్ భాస్కర్ మేనరిజమ్స్ మరియు అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ తోడవడంతో 'క్రేజీ కళ్యాణం'పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఈ కథ వెనుకున్న ఆలోచన అదే



వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'.హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుండగా.. నిర్మాత పూజా శరత్ కుమార్ సినిమా విశేషాలు పంచకున్నారు. 'సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్న వన్ ప్యాకేజ్ పటాక.మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా తీర్చిదిద్దాం. వరలక్ష్మి మంచి విజన్‌తో ప్రియమణి క్యారెక్టర్‌ని డిజైన్ చేసింది. ఆ క్యారెక్టర్‌కి ప్రియమణి పర్ఫెక్ట్ యాప్ట్.చాలా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చారు. సరస్వతి క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉంది. ఈ ట్రైలర్‌లో ప్రతి అమ్మాయి సరస్వతి లాగా ఉండదు సమయం వస్తే కాళీలా మారుతుంది అనే ఒక డైలాగ్ ఉంది. ఈ కథ వెనుక ఉన్న ఆలోచన అదే. ఒక స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ ఇందులో చూస్తారు. చాలా బలమైన కథ ఇది. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ కథకి చాలా కనెక్ట్ అవుతారు' అని చెప్పుకొచ్చారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com